



visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదివారం | 1 సెప్టెంబర్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 272

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, శ్రావణ మాసం బహుళ చతుర్దశి తె.4.43, ఆశ్లేష రా.10.40, వర్జ్యం ఉ.10.49 నుంచి 12.31 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం సా.4.24 నుంచి 5.19 వరకు,

## తెలుగు రాష్ట్రాల్లో జోరుగా

# వర్షాలు






- జలమయమైన లోతట్టు ప్రాంతాలు
- పొంగుతున్న వాగులు వంకలు
- నీట మునుగుతున్న రహదారులు
- భారీగా ట్రాఫిక్ జాములు - రద్దయిన రైళ్లు
- బంగాళాఖాతంలో వాయుగుండం
- విజయవాడ ప్రాంతంలో కుండపోత
- కాజ టోల్ గేట్ వద్ద రోడ్డుపై భారీగా నీరు

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఎఫెక్ట్‌తో తెలుగు రాష్ట్రాల్లో జోరుగా వర్షాలు కురుస్తున్నాయి. ఏపీ, తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు పడుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై వరద నీరు చేరడంతో వాహనాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏపీలో పలు రైళ్లను రద్దు చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజల్ని అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. ఏపీలో మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని నిషేధం విధించారు. హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ.

2 లో



6 లో

## అమెరికాకు రాహుల్ గాంధీ

- డల్లాస్, వాషింగ్టన్ డీసీల్లో పర్యటన
- టెక్సాస్ వర్సిటీ విద్యార్థులతో ఇంటరాక్షన్
- లోక్‌సభ ఎన్నికల తర్వాత తొలి పర్యటన

## ముంచుకొస్తున్న అస్నా తుఫాను

- తుఫాన్ ప్రభావంతో పలు రాష్ట్రాల్లో వాతావరణ శాఖ హెచ్చరికలు
- 10 రాష్ట్రాలకు తుఫాన్ ఎఫెక్ట్
- బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం
- రోడ్లపై మోకాలి లోతున నీరు
- ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం



6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మహిళలపై నేరాలు

# తీవ్ర ఆందోళనకరం

- కేసుల్లో వేగంగా విచారణ పూర్తి చేసి శిక్షలు విధించాలి
- ప్రధాని నరేంద్ర మోడీ

దేశంలో మహిళలపై నేరాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఆడవారిపై, చిన్నారులపై జరిగే దాడులపై వేగంగా విచారణ పూర్తి చేసి శిక్షలు విధించాలని ఆయన పేర్కొన్నారు. శనివారం భారత్ మండపంలో జిల్లా న్యాయవ్యవస్థలపై జరిగిన జాతీయ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కళాశాలలో హత్యాచారం నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకొంది.



6 లో

## వర్షాలపై

# సిఎస్ సమీక్ష



3 లో

- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్‌లకు ఆదేశం
- లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా చర్యలు తీసుకోవాలి
- పాఠశాలలకు సెలవులు ప్రకటించే బాధ్యత కలెక్టరు తీసుకోవాలని సూచన
- ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలి
- వీసీలో సిఎస్ శాంతి కుమారి

## టూరిజంపై ప్రభుత్వం

# స్పెషల్ ఫోకస్

- ఇంటర్నేషనల్ బుద్ధ మ్యూజియం
- ప్రత్యేకంగా టూరిజం ప్యాకేజీలు
- హుస్సేన్ సాగర్ బుద్ధ విగ్రహం చుట్టూ స్కైవే నిర్మాణం
- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక నిర్ణయం
- సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలపై దృష్టి

నాగార్జునసాగర్ టూరిజంపై తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. బుద్ధవనంలో అంతర్జాతీయ బుద్ధ మ్యూజియం నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే హైదరాబాద్-నాగార్జునసాగర్ ఫోర్ లేన్ రహదారికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.



3 లో

## అంతా ఇంతే!




హైడ్రా టీమ్‌లో వరుణ దేవుడిని కూడా చేర్చుకున్నారా సార్

## ఇరు దేశాల సంబంధాల్లో హసీనా అప్పగింతే కీలకం



6 లో

### భారత్-బంగ్లాదేశ్ సంబంధాలపై ప్రభావం

భారత్‌తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల సరికొత్త అధ్యాయం ప్రారంభంలో మాజీ ప్రధాని హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బీఎన్‌పీ (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ) తేల్చిచెప్పింది. ఈ విషయాన్ని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్జా ఫఖ్రూల్ ఇస్లాం ఆలంగిర్ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.

## ప్రజల ఆకాంక్షలపై

# నీళ్లు చల్లిన బీఆర్ఎస్

- ఏ మొహం పెట్టుకుని కేసీఆర్ ప్రజల్లోకి వస్తారు
- రామగుండంలో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్
- తెలంగాణ సంపదను ప్రజలకే పంచుతాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- రామగుండం, సుల్తానాబాద్‌లో రూరల్ టెక్నాలజీ సెంటర్లు
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పెద్దలు దోచుకోవడానికే వారి సమయం గడిచిపోయిందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించలేకపోయారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ మేరకు శనివారం శనివారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర బీసి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాల్ రావు తో కలిసి పర్యటించారు.



3 లో

## చైనాతో అన్ని దేశాలకు సమస్యే



6 లో

### కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్

పొరుగు దేశం చైనాపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలు చైనా నుంచి సమస్యలు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.

సూర్య

# సంపాదకీయం

హైదరాబాద్
ఆదివారం
1 సెప్టెంబర్ 2024



editpage@suryaa.com

గత అనేక సంవత్సరాలుగా అణగారినవర్గాలపై,నిరుపేదలపై కొంతమంది ఉన్నత వర్గాలవారి పెత్తనమే రాజ్యం ఏలుతున్నది.వారుచెప్పేదే వేదం,చేసేదే న్యాయం, మరొక ప్రశ్నకు తావులేదు,చట్టం,న్యాయం అంటే వారికి లెక్కేలేదు. ఎందుకంటే వారు ఎర వేసే కరెన్సీ నోట్లకు కొంతమంది పోలీసువారుగాని,న్యాయవ్యవస్థకు సంబందించిన వారు కాని లొంగిపోవాల్సిందే,ఇక పేదవారికి, అణగారినవర్గాలకు న్యాయం ఎలా లభిస్తుంది,వారికి న్యాయం అనేది ఎప్పటికి అందని ద్రాక్షనే? ఈ మద్యకాలంలో మనం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించినప్పటికీ ఇప్పటికి అనేక గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు అంటే ఇంకా అక్కడ పెత్తందారీ, జమిందారీ పోకడలు,ఫ్యాక్షన్ రాజకీయాలు నడుస్తుండటమే.అంటే లేనివారు ఇంకా బీదవారిగా మారిపోతున్నారు, వున్నవారు తమకున్న వనరులతో రాజకీయంగా అత్యున్నత పదవులు పొందుతూ,

## ఏ దేశ చరిత్ర చూసిన ఏమున్నది గర్వకారణం

భవంతులపై భవంతులు కడుతూ తమ ఆస్తిపాస్తులను ఇబ్బడిముబ్బడిగా పెంచుకోవడమే పనిగా పెట్టుకున్నారు. పేద, సామాన్య ప్రజానీకం యొక్క బలహీనతలను ఆధారం చేసుకొని తమ తమ పబ్బం గడుపుకుంటూ కోట్లాది రూపాయల ప్రభుత్వ, సామాన్య ప్రజానీకం ఆస్తులను అన్యాక్రాం తం,కబ్జా చేస్తూ ప్రజల, ప్రభుత్వాల నోట్లో మన్ను మట్టి కొడుతున్నారు.అధికారమదంతో విర్రవీగుతూ తామేమి చేసిన అడిగేవారులేరనే అహంభావంతో పేదవారిపై దౌర్జన్యాలు పాల్పడుతూ వారికి అడ్డువస్తే డబ్బుకు అమ్ముడుపోయిన తమ అనుచరులతో వారి జీవితాలకు చరమగీతం పాడుతున్నారు వారి అడ్డుతొలగిం చుకుంటున్నారు అనేది నూటికి నూరుపాళ్లు నిజం. ఏదిఏమైనా సామాన్య, పేద ప్రజానీకం పై కొంతమంది ఉన్నతవర్గాల వారు అనుసరిస్తున్న ఈ అత్యంత దుర్మార్గపు వైఖరికి చెక్ పెట్టాలంటే,వారి అధిపత్యానికి గండి కొట్టాలంటే మన పెద్దలు సెలవిచ్చిన ' ఐక్యమత్యమే మహాబలం'అనే రాజనీతి సూత్రం ఆధారంగా ఏ ఒక్కరికి అన్యాయం జరిగిన అందరు ఏకతాటిపై నిలిచి వారి దుష్టపన్నాగాలను ఎప్పటికప్పుడు త్రిప్పికొట్టి ఉన్నత వర్గాలవారిపై పైచేయి సాధించేదిశగా,అత్యంత వివేకంగా ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ వారికి తగిన గుణపాఠం చెప్పాల్సిన ఆవశ్యకత ఎంతయినా వుంది. అప్పుడే కొంతమంది ఉన్నత వర్గాలవారి దాష్టీకాలకు,వారి కిరాతక చర్యలకు ఫుల్స్టాప్ పెట్టవచ్చు. లేకపోతే ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నా చందన వారి పైశాచిక చర్యలు ఎప్పటి లాగే కొనసాగుతునే ఉంటాయి. అందుకు పేదవారు,సామాన్య ప్రజలు ప్రేక్షక పాత్ర వహించాల్సిందే. తస్మాత్ జాగ్రత్త!

## జ్యోతిష్యం అబద్ధం , నమ్మిమోసపోవద్దు

ప్రపంచములో జ్యోతిష్యం నిజమని ఇంతవరకు ఋజువుకాలేదు.
జ్యోతిష్యం గ్రహాలమీద ఆధారపడింది.
గ్రహాలన్నీ బండరాళ్లు. మట్టిముద్దలు
అవిమనుషుల జీవితాలను ఎలామారుస్తాయి ?
మారుస్తాయని పొట్టకూటిరాయుళ్లు చెప్పేమాటలు బూటకం .మోసం .
గ్రహాలప్రభావం మనపై ఏవిధంగానూ పడదు.
గ్రహాలకు పౌరాణికులు కులాలు అంటగట్టారు.
గురు శుకృడు బ్రాహ్మలట.
అంగారకుడు ,సూర్యుడు క్షత్రియులు
చంద్రుడు బుధుడు వైస్యులు ,
శని సూద్రుడు .
చంద్రుడు భూమికి ఉపగ్రహము అన్న జ్ఞానం ఇవి రాసినవారికి లెదు.
మనకి పైన ఆకాశంలో కనిపించే పాలపుంతలో పదివేలకొట్ల నక్షత్రాలు ఉన్నాయని ఒక అంచనా .
అలాంటి పాలపుంతలు పదివేల కోట్లు ఉన్నాయని శాస్త్రజ్ఞుల అంచనా.
వీటితో పోల్చుకుంటే ఈభూమి సముద్రంలొ ఇసుక రేణువు లాంటిది.భూమిమీద మూడువంతులు నీళ్లు ,భూమి ఒకవంతు .అందులొ ఇండియా ఎంత ?
ఇండియాలో మాత్రమె ఈదేవుళ్లు మనుషులను సృష్టించారా ?
ఎంత బుద్ధిమాలిన ఆ లోచన ?
జాతకాలు నిజమయితే ఇన్సూరెన్స్ వాళ్లు ,జ్యోతిష్కులను పట్టుకొని ఎవరు ఎక్కువకాలం జీవిస్తారో తెలుసుకుని , అల్పాయుష్కులకు ఇన్సూరెన్స్ ఇవ్వకుండా , దీర్ఘా యుష్కులకు ఇవ్వవచ్చుకదా !
వారి కంపినీలకు లాభం వస్తుంది.
అలాగె పెళ్లిల్లు కూడా అమ్మాయిలు త్వరగ ముండమొయ్యకుండా , ఎక్కువకాలం జీవించే అబ్బాయిలకు
ఇవ్వవచ్చు .
అంతేనా రాసులు అనిఅంటుంటారు.
12 రాశులు ..ఆకాశంలో పడుకొని చూస్తుంటే నక్షత్రాల గుంపు ఒక ఆకారంలో కనిపిస్తది.దానికి ఆపేరుపెడతారు.
మనకి విజయవాడలోపడుకొని చూస్తే కన్య ఆకారంలో ఒకగుంపు కనపడింది అనుకొండి. దానికి కన్య రాశి అనిపేరు పెడతారు .
అదే గుంపు నక్షత్రాలు హైదరాబాద్ నుండి చూస్తే పంది ఆకారంలో కనిపిస్తుంది.
మరి ఇది ఎలా శాస్త్రీయము ?
గ్రహాలు రాసుల్లో ప్రవేశించాయని కల్లబొల్లి కతలు అల్లారు.
అంతా బూటకం .
మనకి సూర్యుడు తొమ్మిది కోట్లా ముప్పయి లక్షల మైళ్ళ దూరంలో ఉంది .
అలాగె ఒక్కొ నక్షత్రము కోట్లాది మైళ్ళదూరంలో ఉన్నాయి.
అన్నికూడా నిరంతరం అలా అలా పయనిస్తూనే ఉంటాయి.
ఏదీ ఎక్కడా స్థిరంగా ఉండదు .
ఇలాంటి విశ్వానికి సంబందించిన శాస్త్రజ్ఞానం ఏమాత్రము తెలియని జాతకం గాళ్ళు ,వాళ్ల బ్రతుకుదెరువుకోసం ప్రజలను అమాయకులుగా చేసి పొట్టపోసుకుంటున్నారు.
జనం చైతన్యం అవుతున్నారు.
ఇక వారి ఆటలు సాగవని గుర్తుంచుకొని , వృత్తులు మార్చుకుంటే మంచిది .
జ్యోతిష్యం మోసం , బూటకం , అబద్దం.
ప్రపంచములోనే ఇంతవరకు అది నిజమని ఋజువుకాలేదు.
1975 లో వివిధరంగాల శాస్త్రజ్ఞులు 192 మంది జ్యోతిష్యం అబద్ధం అనిప్రకటిఉంచారు.
వాటిలో 17 మంది నొబెల్ బహుమతిగ్రహీతలున్నారు.
ఈమధ్యజరిగిన ఎన్నికలలో తెలంగాణలో కెసిఆర్ మూడవసారి ముఖ్యమంత్రి గా ఎన్నిక కాబతాడని చాలమంది జ్యోతిష్కులు కుండబద్దలుకొట్టినట్లు చెప్పారు .
%ూా% లో జగనే ముఖ్యమంత్రి అవుతాడనికూడా చెప్పారు .
మరి ఏదీ జరగలేదు .
అంతా అబద్దమని తెలిసిపోయింది.
2001 ప్రాంతములొ ఈజ్యోతిష్యంగాళ్ళ వలన నెపాల్ రాజకుటుంబము మొత్తం తుపాకీగుళ్ళకు బలిఅయిపోయింది.
ఈజ్యోతిష్యంగాళ్లను జైళ్లలోపెట్టి కుక్కాలి.
నాలుగయిదు వందల సంవత్సరాలక్రితమే ప్రజాకవి వేమన “ విప్రులెల్లచేరి వెర్రికూతలు కూచి , సతిపతులగూర్చి సంమతమున , మునుముహూర్తమున ముండేట్లుమోచెరా , విశ్వదాభిరామ వినురవేమ “ అని ఈ ముహూర్తాలను , జ్యోతిష్యాలను ఉతికిఆరేసాడు .
బనామనం జ్యోతిష్యంగాళ్ళ వెంటబడి ధనమాన ప్రాణాలను పోగొట్టుకుంటున్నాము.
జ్యోతిష్యం ఒక మూఢనమ్మకం మాత్రమే !
ఇంత సైన్సు అభివృద్ధి చెందినాకూడా అశాస్త్రీయమైన , అజ్ఞానంతోకూడిన , అబద్ధమైన జ్యోతిష్యాన్ని మనం వదులుకోకపోవటం విచారకరం.
కనుక మూఢనమ్మకాలను పాతరచేద్దాం.

**నార్నెవెంకటసుబ్బయ్య , 90617819**

# మెరుగైన పౌర జీవనానికి హైడ్రా శ్రీకారం

- ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా హైడ్రా రక్షణ
- కమిషనర్ రంగనాథ్ నాయకత్వంలో, హైదరాబాద్ 72 కొత్త హైడ్రా బృందాలలను మరియు సిబ్బంది ఏర్పాటు
- హైడ్రా కోసం ప్రత్యేక పోలీస్ స్టేషన్ కోసం ప్రణాళికలు
- హైడ్రా తరహా చట్టాన్ని పక్క రాష్ట్రాల్లో శ్రీకారానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి
- ఈ అనుమతుల్లో వివిధ మున్సిపల్ కమిషనర్లు, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారుల పాత్రపై కూడా ఏజెన్సీ దర్యాప్తు

**డా. యం .సురేష్ బాబు**
**9989988912**



జిహెచ్ఎంసి పరిధిలో ప్రభుత్వ భూములు, చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురి కాకుండా హైడ్రా రక్షణ కల్పిస్తుంది. హైదరాబాద్ నగర విస్తరణకు అనుగుణంగా ప్రజలకు విస్తృత సేవలు అందించాలనే లక్ష్యంతో హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్)ను ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ చట్టం ప్రకారం హైడ్రాను ప్రవేశపెట్టాలని ఇప్పటికే నిర్ణయించారు. హైడ్రా స్థాపనపై మరింత అధ్యయనం చేసి కొత్త వ్యవస్థను అమలు చేయడానికి విధివిధానాలను ఖరారు చేయాలని అధికారులను కోరారు. హైడ్రాను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డ్, విజిలెన్స్, ట్రాఫిక్, ఎనర్జీ వింగ్, పోలీసుల మధ్య సమన్వయ యంత్రాంగాన్ని అభివృద్ధి చేయాలి. ప్రస్తుతం ఉన్న ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగాన్ని తదనుగుణంగా పునర్వ్యవస్థీకరించనున్నారు. హైడ్రాలో పనిచేసేందుకు వివిధ స్థాయిల్లో సిబ్బంది, ఇతర విభాగాల నుంచి వచ్చే డిప్యూటేషన్పై స్పష్టమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్రెడ్డి అధికారులను ఆదేశించారు. 2,000 చదరపు కిలోమీటర్ల పరిధిలో ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంత నిర్వహణ బాధ్యత హైడ్రాకు అప్పగించాలని, సౌలభ్యం కోసం నగరంలోని ప్రస్తుత జోన్ల తరహాలో భౌగోళిక పరిమితులను ఖరారు చేయాలని సీఎం సూచించారు. కమిషనర్ రంగనాథ్ నాయకత్వంలో, హైదరాబాద్ 72 కొత్త బృందాలను ఏర్పాటు చేయడం మరియు సిబ్బందిని పెంచడం ద్వారా దాని విపత్తు ప్రతిస్పందన మరియు ఆస్తుల పర్యవేక్షణ మరియు రక్షణ సంస్థ గణనీయంగా బలోపేతం చేసింది. ఏజెన్సీ తన కార్యకలాపాలలో మరింత చురుగ్గా మరియు పటిష్టంగా మారింది. హైడ్రా ఇప్పుడు నోటీసులు జారీ చేయడం, కూల్చివేతలతో సహా అన్ని సంబంధిత చర్యలను పర్యవేక్షిస్తుంది, ఇది మరింత స్వయంప్రతిపత్తి వైపు మార్పును సూచిస్తుంది. హైడ్రా కోసం ప్రత్యేక పోలీస్ స్టేషన్ కోసం ప్రణాళికలు జరుగుతున్నాయి. గతంలో నీటిపారుదల, పురపాలక శాఖల బాధ్యతగా ఉన్న భవిష్యత్ నోటీసులు ఇప్పుడు హైడ్రా అధికారం కింద జారీ చేయబడతాయి. ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్టిఎల్) బఫర్ జోన్లలో నిర్మాణాలను ఆమోదించడంలో పాలుపంచుకున్న అధికారుల పరిశీలనను ఏజెన్సీ తీవ్రతరం చేసింది. ఈ అనుమతులకు సంబంధించి 50 మంది అధికారులను హైడ్రా గుర్తించి, అనధికార అనుమతులు మంజూరు చేసినందుకు వారిని బాధ్యులుగా ఉంచడంపై దృష్టి సారించింది. అదనంగా, నిర్మాణ అనుమతులను ఆమోదించడంలో వారి ప్రమేయం గురించి కూకట్పల్లి మరియు సెరిలింగంపల్లి మాజీ జోనల్ కమిషనర్ల నుండి హైడ్రా వివరణలు కోరుతోంది. ఈ అనుమతుల్లో వివిధ మున్సిపల్ కమిషనర్లు, జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారుల పాత్రపై కూడా ఏజెన్సీ దర్యాప్తు చేస్తోంది. చారిత్రాత్మకంగా, హైడ్రా ఆక్రమణలను పరిష్కరించింది, అయితే ఇప్పుడు అక్రమ నిర్మాణాలను అనుమతించిన వారిని గుర్తించి, విచారించడంపై బలమైన ప్రాధాన్యతనిస్తోంది. హైడ్రా తరహా చట్టాన్ని పక్క రాష్ట్రాల్లో శ్రీకారానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రామ్ అనేది గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చేపట్టిన ఒక క్లిష్టమైన చొరవ, నవంబర్ 2020 మరియు అక్టోబరు 2022లో సంభవించిన వినాశకరమైన వరదలను తిప్పికొట్టడానికి రూపొందించబడింది . ఈ పథకం హైదరాబాద్ను పీడిస్తున్న తీవ్రమైన వరద సమస్యలను పరిష్కరించడానికి, భారీ వర్షాలు, పట్టణ వరదల యొక్క ప్రతికూల ప్రభావాలను తగ్గించడానికి రూపొందించబడిన సమగ్ర తుఫాను నీటి పారుదల వ్యవస్థ , “నాలా” వ్యవస్థను అభివృద్ధి చేయడం నిర్వహించడం. దాని ప్రాముఖ్యత. గత ఏడాది కాలంగా ఎస్ఎన్డిపి పురోగతి మందకొడిగా ఉంది. హైదరాబాద్ ప్రాంతాన్ని ప్రభావితం చేసే తరచుగా మరియు తీవ్రమైన వాతావరణ సంఘటనల దృష్ట్యా, నివాసితుల భద్రత శ్రేయస్సును నిర్ధారించడానికి ప్రస్తుత ప్రభుత్వం ఎస్ఎన్డిపి కి ప్రాధాన్యత ఇవ్వడం అత్యవసరం. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి. పట్టణ వరదలను నివారించడానికి సమర్థవంతమైన మురికినీటి నిర్వహణ అవసరం. నాలా వ్యవస్థను మెరుగుపరచడం ద్వారా, నగరం భారీ వర్షపాతాన్ని మెరుగ్గా నిర్వహించవచ్చు, వరదల ప్రమాదాన్ని తగ్గించవచ్చు, తద్వారా ప్రాణాలను ఆస్తులను రక్షించవచ్చు. పటిష్టమైన డ్రైనేజీ అవస్థాపనలో పెట్టుబడి పెట్టడం వల్ల వాతావరణ మార్పు విపరీతమైన వాతావరణ సంఘటనలకు వ్యతిరేకంగా నగరం యొక్క స్థితిస్థాపకత పెరుగుతుంది. ఈ చురుకైన విధానం విపత్తు ప్రతిస్పందన పునరుద్ధరణలో గణనీయమైన ఖర్చులను ఆదా చేస్తుంది. వరదలు ఆర్థిక కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తాయి, మౌలిక సదుపాయాలను దెబ్బతీస్తాయి గణనీయమైన ఆర్థిక నష్టాలకు దారితీస్తాయి. విశ్వసనీయ డ్రైనేజీ వ్యవస్థ ఈ అంతరాయాలను తగ్గించడం ద్వారా ఆర్థిక స్థిరత్వాన్ని కొనసాగించడంలో సహాయపడుతుంది. వరదలు నీటి ద్వారా సంక్రమించే వ్యాధులకు దారితీసి గణనీయమైన ఆరోగ్య ప్రమాదాలను కలిగిస్తాయి. సరైన డ్రైనేజీ పరిశుభ్రతను కాపాడుకోవడంలో సహాయపడుతుంది అలాగే వ్యాధుల వ్యాప్తిని నివారిస్తుంది, ప్రజల ఆరోగ్యం భద్రతకు భరోసా ఇస్తుంది. సమర్థవంతమైన మురికినీటి నిర్వహణ నీటి ఎద్దడి నేల కోతను నిరోధించడంలో సహాయపడుతుంది, అలాగే పర్యావరణ స్థిరత్వానికి దోహదపడుతుంది. కాలం చెల్లిన డ్రైనేజీ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం. సహజ నీటి ప్రవాహ మార్గాలను పునరుద్ధరించడానికి వరదలకు దారితీసే అడ్డంకులను నివారించడానికి నాలాలపై ఆక్రమణలు క్రమబద్ధంగా గుర్తించడం తొలగించడం. భవిష్యత్తులో ఆక్రమణలను నివారించడానికి కఠినమైన నిబంధనలు అమలు చేయడం మరియు కట్టుబడి ఉండేలా నిరంతర పర్యవేక్షణ. వరద నీటిని సమర్థవంతంగా పంపగల ట్రంక్ మెయిన్లు ఫీడర్ నాలాల చక్కటి సమన్వయ నెట్వర్క్ను అభివృద్ధి చేయడం. అధునాతన సాంకేతికతలను ఉపయోగించడం, డ్రైనేజీ నెట్వర్క్ యొక్క ఖచ్చితమైన మ్యాపింగ్ నీటి స్థాయిలు ప్రవాహ రేట్ల నిజ-సమయ పర్యవేక్షణ కోసం జియోస్పేషియల్ టెక్నాలజీలను ఉపయోగించడం. సంభావ్య వరద దృశ్యాలను అంచనా వేయడానికి మరియు చురుకైన ప్రతిస్పందన వ్యూహాలను సిద్ధం చేయడానికి ప్రిడిక్టివ్ అనలిటిక్స్ను అమలు చేయడం. నీటి శోషణను మెరుగుపరచడానికి ప్రవాహాన్ని తగ్గించడానికి రెయిన్ గార్డెన్లు, బయోస్వేల్స్ పారగమ్య కాలిబాటలు వంటి గ్రీన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అంశాలను చేర్చడం. ప్రజల ప్రమేయం అవగాహనతో కార్యక్రమాలు చేపట్టి, నిర్ణయం తీసుకునే ప్రక్రియలలో స్థానిక సంఘాలతో పాలుపంచుకోవడం పరిష్కారాలు ప్రభావవంతంగా సాంస్కృతికంగా ఆమోదయోగ్యమైనవిగా ఉంటాయి. వరద ప్రమాదాలు, సంసిద్ధత చర్యలు స్పష్టమైన డ్రైనేజీ వ్యవస్థలను నిర్వహించడం యొక్క ప్రాముఖ్యత గురించి నివాసితులకు అవగాహన కల్పించడానికి అవగాహన ప్రచారాలను నిర్వహించడం, వరద పీడిత ప్రాంతాల్లో నిర్మాణాన్ని నిరోధించే స్థిరమైన భూ వినియోగ పద్ధతులు ప్రోత్సహించే జోనింగ్ నిబంధనలను అమలు చేయాలి . పట్టణ ప్రణాళిక అభివృద్ధిలో నీటి నిర్వహణ ఏకీకృతం చేయడానికి నీటి-సెన్సిటివ్ దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీ అవస్థాపన క్రియాత్మకంగా సమర్థవంతంగా ఉండేలా చూసుకోవడానికి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలి. రాబోయే వరద ప్రమాదం గురించి నివాసితులు అధికారులను అప్రమత్తం చేయడానికి ముందస్తు హెచ్చరిక వ్యవస్థను అభివృద్ధి చేయడం అమలు చేయడం అలాగే సకాలంలో తరలింపు మరియు ప్రతిస్పందన కార్యక్రమాలను బలోపేతం చేస్తుంది.

# న్యాయవాదులపై దాడులు అనైతికం!

- తెలంగాణ రాష్టం లో ఏదో ఒక ప్రాంతం లో వరసగా న్యాయవాదుల పై దాడులు
- జూనియర్ మరియు సినియర్ న్యాయవాదుల అనే తేడ లేదు
- కేస్ విషయం లో పోలీసు స్టేషన్ లో న్యాయవాదితో అతి దురుసుగా ప్రవర్తించిన సిఐ
- క్రింది స్థాయి పోలీస్ అధికారుల తీరు పై అందరూ అసహనం వ్యక్తం చేశారు
- ఒక న్యాయవాది న్యాయాన్ని రక్షించే క్రమంలో నే, క్లయింట్ కి న్యాయం కోసం మాత్రమే పోరాటం చేసే వ్యక్తిగా చూడాలి
- న్యాయవాదులు లేకపోతే వ్యవస్థ అతలాకుతలం అవుతుంది

**కిరణ్ ఫిషర్ అడ్వకేట్**
**7989381219**



అవును తెలంగాణ రాష్ట్రం లో వరసగా న్యాయవాదుల పై ఏదో ఒక ప్రాంతం లో వరసగా దాడులు జరుగుతున్నాయి, అటు జూనియర్ మరియు సినియర్ న్యాయవాదుల అంటూ తేడా లేకుండా అటు పోలీసులు, సివిల్ వ్యక్తులు దాడులు చేయడం చట్ట విరుద్ధం చెప్పవచ్చు, ఇటీవల కాలంలో వరంగల్ జిల్లా జనగాం అనే ప్రాంతంలో, ఒక కేస్ విషయం లో న్యాయవాదులు మాట్లాడడానికి పోలీసు స్టేషన్ కి వెళ్తే అక్కడ ఉన్న సీఐ అతి దురుసుగా ప్రవర్తించిన తీరు మనమందరం చూశాం, గల్లా పట్టుకొని మరి కొట్టిన తీరు అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది, ఒక బాధ్యత గల సీఐ, అన్ని తెలిసిన న్యాయ నిపుణుల పై చెయ్ చేసుకుంటే మరి సామాన్య మానవుని పరిస్థితి ఎంటి? రాష్ట్రంలో మరో సంఘటన కూడా బాధాకరంగా అనిపించింది, హైదరాబాద్ బోరబండ అనే ప్రాంతంలో లో తెల్లవారు జామునే ఒక ఎస్సై న్యాయవాది సంతోష్ పై తీవ్రంగా విరుచుకుపడి అరెస్టు చేసి, కుటుంబ సభ్యుల ముందే తీసుకెళ్లినా ఘటన చూశాం! పోలీసులు తీరు పై న్యాయవాదులు ప్రొటెస్ట్ చేయడం జరిగింది. క్రింది స్థాయి పోలీస్ అధికారుల తీరు పై అందరూ అసహనం వ్యక్తం చేశారు.

**దాడులు అనైతికం:** ఒక పక్క పోలీసులు, మరో పక్క సివిల్ వ్యక్తులు న్యాయవాదులు పై దాడి చేయడం, అనైతికంగా చెప్పవచ్చు, ప్రధానంగా కాక్షిదారులు కేసులు విషయం పై పూర్వాపరాలు తెలుసుకొని మాట్లాడుకోవాలి, లేకపోతే కేసులు పెట్టుకోవాలి! అంతే కానీ దాడులు హే పరిష్కారం కాదు కదా! ఒక న్యాయవాది న్యాయాన్ని రక్షించే క్రమంలో నే, క్లయింట్ కి న్యాయం కోసం మాత్రమే పోరాటం చేసే వ్యక్తిగా చూడాలి! న్యాయవాది కూడా సర్వీస్ మోటో లోనే పని చేయడం జరుగుతుంది భావించాలి, అంతే తప్ప, ప్రత్యర్థి వ్యక్తులు న్యాయవాదులపై దాడి చేయడం, అందరం న్యాయ వ్యవస్థ ను భ్రష్టు పట్టించడమే అవుతుంది, న్యాయవాది సమాజం లో ఉన్నతంగా వుండే వ్యక్తి, న్యాయవాదులు లేకపోతే వ్యవస్థ అతలాకుతలం అవుతుంది అని చెప్పుకోవచ్చు, కాబట్టి అటు వ్యవస్థ లో ఉన్న ఎవరైనా దాడులు చేయడం అనైతికంగా చెప్పవచ్చు. కొందరి న్యాయవాదుల వల్ల ఎంతో మందికి అప్రతిష్ట వస్తుంది అనాలి! బాధితులు కూడా న్యాయవాది నీ ఎంచుకునే క్రమంలో ఆలోచన చేయాలి, మీ సమస్య పై పూర్తిగా వివరణ ఇవ్వాలి! తప్పుడు కేసులు ఇవ్వకూడదు, న్యాయవాది నిజంగా ప్రాక్టిస్ చేస్తున్నాడా! లేదా అని చూసుకోవాలి, అలాంటప్పుడు అటు బాధితులు మరియు న్యాయవాదులు ఇబ్బందులు పడకుండా ఉంటారు, మనమందరం గమనించాలి, కొందరి ఫేక్ న్యాయవాదుల వల్ల, న్యాయవాదుల అందరికీ చాలా ఇబ్బందులు వస్తున్నాయి, అటు బార్ అసోసియేషన్ లు కూడా దృష్టి పెట్టాలి లేకుంటే ఇవన్నీ అరికట్టలేని పరిస్థితి ఏర్పడుతుంది అని చెప్పుకోవచ్చు.

**న్యాయవాదుల రక్షణ చట్టం తేవాలి:** మూడేళ్ల క్రితం అంటే 2021 లో కేంద్ర ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ 2021 బిల్ ను రూపొందించి, ఆదే ఏడాది శీతాకాల సమావేశాలలో బిల్లును పార్లమెంట్ లో ఆమోదం కోసం పెట్టాలని అన్నారు, కానీ దానిని మరలా పట్టించుకున్న వారు లేరు, నేటికీ మూడేళ్లు అయిన యాక్ట్ కి ఆమోదం లేదు! పోయినా ఏడాది రాజస్థాన్ ప్రభుత్వం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అసెంబ్లీ లో పెట్టీ ఆమోదం తెలిపింది, దేశంలో మొట్టమదటిసారిగా అడ్వకేట్ యాక్ట్ తెచ్చిన మొదటి రాష్ట్రం గా నిలిచింది, దేశ వ్యాప్తంగా యాక్ట్ నీ వెంటనే అమలు చేసే విధానం కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే బాగుంటుంది, ఇటు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అడ్వకేట్ యాక్ట్ పై చొరవ తీసుకొని న్యాయవాదులకు న్యాయం చేసే విధానం చేయాలి, అయితే ఈ యాక్ట్ ప్రకారం ముఖ్యంగా కొన్ని నిబంధనలు ఉన్నాయి అందులో ఒక న్యాయవాది నీ అరెస్టు చేయాలంటే కనీసం మేజిస్ట్రేట్ అనుమతి కావాలి, అందులో డీఎస్పీ స్థాయి అధికారి మాత్రమే అరెస్టు చేసే విధంగా ఉంది, అదేవిధంగా ప్రతి ఒక్క సినియర్ మోస్ట్ అడ్వకేట్ లకు వ్యక్తిగతంగా రైఫిల్ ఇచ్చే విధంగా బిల్ లో ఏర్పాటు చేయాలి, ఒక సీనియర్ మోస్ట్ లాయర్ కూడా జడ్జి ర్యాంక్ అని చెప్పాలి, కాబట్టి తెలంగాణ రాష్ట్రం వెంటనే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలి అని కోరుకుందాం!ఏదీ ఏమైనప్పటికీ సమాజం లో ఉండే నోబుల్ ప్రొఫెషన్ అయిన న్యాయవాది వృత్తి పై అందరూ నమ్మకంగా ఉండాలి, అటు న్యాయవాదుల పై దాడులు చేయడం సమాజం లో అనైతికం అని అందరు భావించాలి, అందరూ న్యాయంను గెల్పించాలి.జై హింద్

# మసకబారుతున్న మలయాళ చలన చిత్ర పరిశ్రమ పరువు,ప్రతిష్టలు!



ఈ మధ్య కాలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా కేరళ సినిమా రంగంలో టీ కప్పులో తుఫాన్ లాగా ఒక అతి పెద్ద భూకంపం,ప్రళయం పుట్టినట్లయింది. ఎందుకంటే గత కొన్ని రోజులుగా మలయాళ సినిమా రంగంలో మహిళా ఆర్టిస్ట్ లపై లైంగిక వేధింపుల దురగాతాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుండటంతో ఒక్కసారిగా వారి సినిమా పరిశ్రమలో ముసలం పుట్టి అది దేశవ్యాప్తంగా ఓ పెను సంచలనానికి, ఓ అతి పెద్ద దుమారానికి కారణభూతమైంది అనే మాట అక్షర సత్యం.ఇది ఎంత దూరం వరకు వెళ్ళింది అంటే ‘తీగలాగితే డొంకంత కదిలినట్లు’ ఈ విమర్శలు జడివాన దాటికి తాళలేక ఏకంగా నటినటుల సంఘం ' అమ్మ ' కార్యవర్గం సైతం పూర్తిగా రాజీనామా చేసింది అంటే పరిస్థితి ఎంతటి తీవ్ర స్థాయిలో చేయి దాటిపోయిందో మనం ఇట్టే ఊహించవచ్చు. ముఖ్యంగా గతంలో అంటే 2017 లో మలయాళ నటి భావన మీనన్ పై లైంగిక దాడి జరగడం ( కొచ్చి శివార్ల లో కారులో కొందరు వ్యక్తులు చేశారని ఆరోపణ రావడం) దాని వెనుక సూత్రదారి మలయాళ హీరో దిలీప్ అని రేగిన కార్చిచ్చు ఏ స్థాయికి వెళ్ళింది అంటే అక్కడి ప్రభుత్వం చేత జడ్జి హేమ ఆధ్వర్యంలో ఏకంగా కమిషన్ ఏర్పాటు చేసే దయనీయ పరిస్థితి వరకు తీసుకెళ్లడం అనేది నిజంగా మలయాళ సినిమా పరిశ్రమకు ఓ మాయని మచ్చను తెచ్చిపెట్టింది అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. ఇక ఆ తర్వాత అయిన మలయాళ సినిమా పరిశ్రమలో పరిస్థితులు సద్దుమణిగాయా అంటే అది లేదు,ఇంకా ఇంకా ఒక దానికొకటి తొడయి మరింతమంది నటులపై లైంగిక వేధింపుల ఆరోపణలు చుట్టుముట్టి యావత్తు మలయాళ సినిమా పరిశ్రమనే ఉక్కిరిబిక్కిరి చేసే స్థాయికి అమిత వేగంగా తీసుకెళ్లాయి అనే మాట అక్షర సత్యం.ఇందులో భాగంగా మలయాళంలో టాప్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ అసోషియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ ( అమ్మకు ) జనరల్ సెక్రటరీ అయిన సిద్దిఖీ పై రేవంతి సంపత్ ఆరోపణలు గుప్పిస్తూ తనకు 21 ఏళ్ళు వున్నప్పుడు అతను తనపై అత్యాచారం చేశాడు అని ఆమె దుయ్య బెట్టింది.నాకు సినిమా రంగంపై ఆశక్తి ఉందని తెలిసి హోటల్ కు పిలిపించి మరీ హటాత్తుగా నాపై లైంగిక దాడి చేశారు అని ఆమె 2019 లోనే ఆరోపించింది,దుమ్మెత్తి పోసింది. ఇప్పుడు మళ్ళీ రెండోమారు కూడా ఆమె అయనపై పిర్యాదుకు సాహసించడంతో విమర్శల వలయంలో పీకలదాక చిక్కుకున్న సిద్దిఖీ ఏకంగా అమ్మ పదవికి రాజీనామా సమర్పించారు.అదేమాదిరి మరో మలయాళ నటుడు ముఖేష్ ( సి.పి.ఎం ఎంఎల్ఏ ) పై కూడా టెస్ జోసఫ్ అనే క్యాస్టింగ్ డైరెక్టర్ సైతం అతను తన పట్ల అమర్యాదగా ప్రవర్తించాడు అని ఆరోపించింది. ఇంతటితో ఆగక ప్రభుత్వ చలన చిత్ర అకాడెమీ ప్రస్తుత చైర్మన్, దర్శకుడు రంజిత్ పై సైతం ఇదే తరహాలో ఆరోపణలు రావడంతో అతను కూడా చేసేదేమిలేక తన పదవికి రాజీనామా సమర్పించాడు. ఏదిఏమైనా ఇలా మలయాళ సినిమా పరిశ్రమలోని నటులపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఊపందుకోవడంతో మలయాళ సినిమా పరిశ్రమ పరువు,ప్రతిష్టలు ఒక్కసారిగా బజారున పడినట్లయింది. ఇంకో దారుణమైన విషయం ఏమంటే మలయాళ సినిమా పరిశ్రమలో ఒక నటి సినిమా చేయాలంటే అక్కడ వినిపించే రెండు పదాలు కాంప్రమైజ్,అడ్జస్ట్.ఇందులో భాగంగా వేషం తెచ్చే ప్రొడక్షన్ మేనేజర్లు రాజీపడాలని,సర్దుకుపోవాలని నటీమణులపై తీవ్ర ఒత్తిడిని తీసుకువస్తుంటారు,ఇక ఆ వత్తిడికి తలొగ్గితే సరేసరి లేకపోతే ఆ నటికి సినిమా అవకాశాలు ఇవ్వకుండా చేసి ఆమె విలువైన కెరీర్ ను నామరూపాల్లేకుండా చేసే కుసంస్కృతి,అనాగరిక పోకడలు వారి సినిమా పరిశ్రమలో రాజ్యమేలుతుండటం ఈ సభ్య సమాజానికి సంబందించి అత్యంత హేయమైన,సిగ్గుచేటైనా విషయం. ఏమైనా మలయాళ సినిమా పరిశ్రమలో ఇంతగా పరిస్థితులు దిగజారిపోయాయి కాబట్టే అక్కడి ప్రభుత్వం ఒక మెట్టు దిగివచ్చి ఈ లైంగిక వేధింపుల పిర్యాదులపై విచారణకు నలుగురు మహిళలు, ముగ్గురు ఐపిఎస్ లతో ' సిట్ ' ఏర్పాటు చేసింది అంటే మలయాళ సినిమా పరిశ్రమ ఏ స్థాయిలో తమ పరువు,ప్రతిష్టలను,తమ ఉనికిని మసకబార్చుకుందో మనం ఇట్టే ఊహించవచ్చు.మహిళా ఆర్టిస్ట్ లపై లైంగిక వేధింపులకు పాల్పడే అటవిక సంస్కృతికి, పశు ప్రవృత్తికి ఇకనైనా మలయాళ చలన చిత్ర పరిశ్రమలోని నటులు ఫుల్ స్టాప్ పెట్టకపోతే వారు ఈ సభ్య సమాజం దృష్టిలో ఓ మదమెక్కిన కామాంధుల లాగా రేపిస్ట్ ల లాగా, ఏ మాత్రం మహిళలపై గౌరవ మర్యాదలు పాటించని అమర్యాదస్థులలాగా,ఓ ప్రతినాయకులలాగా చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించేలా ఈ మలయాళ నటులు నిలిచిపోవడం తథ్యం! తస్మాత్ జాగ్రత్త! మహిళా నటిమణులపై లైంగిక దాడులకు పాల్పడటం ఓ అమానుషం,ఈ దుష్ట సంస్కృతిని ప్రతి యొక్క మానవతావాది,పౌర హక్కుల నాయకులు,మానవ హక్కుల సంఘాల వారు,చదువుకున్న మంచి ఉన్నత విద్యావంతులు,మేధావి వర్గాలు,బాధ్యత గల ప్రతి ఒక్క భారతదేశ పౌరుడు తులనాడాలి తీవ్రంగా ప్రతిఘటించాలి!మహిళల మాన,ప్రాణాలకు మరింతగా రక్షణ కల్పించేలా మన చట్టాలను మరింతగా బలపరిచేలా కేంద్ర ప్రభుత్వం వారు తక్షణమే చర్యలకు నదుం బిగించాల్సిన గురుతర బాధ్యత వారి భుజస్కందాలపై ఎంతైనా వుంది.మన ప్రజాస్వామ్యంలో మహిళల హక్కులు మరో పది కాలాల పాటు అత్యంత దిగ్విజయంగా వర్ధిల్లాలి! బోలో భారతమాతాఖీ జై! జైహింద్! మేరా భారత్ మహాన్!

**బుగ్గన మధుసూదనరెడ్డి,9000369660**

# సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు బోనసు ఇవ్వాలి

ఒకే కుటుంబం-ఒకే కంపెనీ-ఒకే విజన్ అని ప్రముఖంగా సింగరేణి చెప్పుకుంటున్నది.తెలంగాణ రాష్ట్రంలో 6 జిల్లాలలో సింగరేణి విస్తరించి ఉన్నది. సింగరేణి కాలరీస్ సంస్థకు 140 ఏండ్ల గొప్ప చరిత్ర ఉంది. ప్రభుత్వరంగ సంస్థలలో గత 30 ఏండ్లుగా వరుసగా వేల కోట్ల రూపాయల లాభాలను సాధించి ఆ లాభాలనుండి గత సంవత్స రం 32 శాతం పర్మినెంటు కార్మికులకు బోనసుగా చెల్లించారు.దేశ వ్యాప్తంగా సింగరేణి ఉత్పత్తిలో ముందుండి అనేక అవార్డులు, ప్రశంసలు అందు కొంటున్నది.అనేక రాష్ట్రాలకు సింగరేణిసంస్థ నల్ల బంగారాన్ని సప్లయ్ చేస్తూ దేశానికి వెలుగు అందిస్తు న్నది.సింగరేణి సంస్థలో 51 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా 49 శాతం కేంద్ర ప్రభుత్వ వాటాలు ఉన్నాయి. సింగరేణి కంపెనీలో 39 వేల మంది పర్మినెంటు కార్మి కులు పనిచేస్తు%శీ%డగా మరో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు.సింగరేణిలో సాధారణ పనులతో పాటు అత్యంత కీలకమ్కెన భూగర్భ గను లు ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తి చేయడం తో పాటు,సెల్ పికింగ్,లోడింగ్,వే బ్రిడ్జితో పాటు ఆ బొగ్గు ను రవాణాచేసే పనులు కాంట్రాక్టు కార్మికులతో చేయిస్తున్నారు. ఎంతో చరిత్ర,30 ఏండ్లుగా లాభాలు సాగిస్తున్న సింగరేణిలో కీలకమైన పాత్రను పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులు వేతనాలు,8గంటల పని,చట్టబద్ధ సెలవు లు,ప్రసూతి సెలవులు,సిఎంపిఎఫ్,బోనసు, రక్షణ లాంటి వివిధ రకాల సమస్యలను ఎదుర్కొంటున్నా రు.సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అనేక ఆందోళనలను కాంట్రాక్టు కార్మికుల సంఘాలు దశాబ్ద కాలంగా సింగరేణిలో చేస్తున్నాయి.కాంట్రాక్టు కార్మికు ల సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం పూనుకోవడంలేదు. కోల్ ఇండియా లో అమలు జరుగుతున్న వేతనాలు అమలు చేసేందుకు సింగరేణి యాజమాన్యం నిరాకరిస్తున్నది.ఇందువల్ల సింగరేణిలో నిరుపేద కాంట్రాక్టు కార్మికుల శ్రమ దోపిడీ విరివిగా జరుగుతుంది. ప్రస్తుతం అమలులో ఉన్న కోల్ ఇండియా 11వ వేత న ఒప్పందం ప్రకారం చూస్తే దైలీవేతన కార్మికులుగా ఉండే పర్మినెంటు కార్మికులకు 8 గంటల పనికి రూ.1503లు అంటే 26 రోజులకు రూ.50,046లు చెల్లిస్తు%శీ%డగా అదే పని చేసే కాంట్రాక్టు కార్మికులకు ఒక మాస్టర్ కు రూ.522 లు 26 రోజులకు రూ 13,572 లు చెల్లిస్తున్నారు.ఈ విధంగా చూస్తే మాస్టర్ కు రూ.1683 లు 26 రోజులకు రూ.56036 లు ఉండగా నైపుణ్యంగల కార్మికులకు (స్కిల్డు) రూ.734లు 26 రోజులకు రూ.15860 లు,అదేవిధంగా మాస్టర్ కు రూ.1756 లు 26 రోజులకు రూ.58,486 లుగా ఉండగా కాంట్రాక్టు కార్మికులకు రూ.862 లు 26 రోజులకు రూ.22,417 లుగా అంతేకాకుండా ఉపరితల గనులలో (ఓపెన్ కాస్ట్) బొగ్గును ఉత్పత్తి చేస్తున్న (ఆపరేటర్లు)కార్మికులకు రోజుకు రూ.1603 లు 26 రోజులకు రూ.53385 ల నుంచి రూ.1756 లుగా 26 రోజులకు రూ.58486 లుగా వేతనాలు చెల్లిస్తు%శీ% డగా అదే పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికు లకు (ఆపరేటర్లు) మాస్టర్ కు రూ.862లు 26 రోజులకు రూ.22,412లు వేతనాలు చెల్లిస్తున్నారు.నష్టాల ఊబిలో ఉన్న కోల్ ఇండియా పరిధిలో కాంట్రాక్టు కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలను కూడా 30 ఏండ్లుగా లాభాలతో నడుస్తున్న సింగరేణిలో అమలు చేయకపోవడం శోచనీయమే కాకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని ఇది సుప్రీంకోర్టు సమాన వేతనం ఇవ్వాలని ఇచ్చిన తీర్పును ఉల్లంఘించడం అవుతుందని అర్థం చేసుకోవచ్చు.దేశ వ్యాప్తంగా బొగ్గు గనులలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు నిర్ణయించే%శీ%దుకు యాజమాన్యాలు,కొన్ని జాతీయ కార్మిక సంఘాలతో ఉన్న జెబిసిసిఐ చేసిన ఒప్పందం ప్రకారం 2013 జనవరి నుంచి కోల్ ఇండియాలో కాంట్రాక్టు కార్మికులకు జెబిసిసిఐ హై పవర్ వేతనాలు అమలు చేయాల్సిన బాధ్యత సింగరేణిపై ఉన్నప్ప టికీ దాని అమలుకు గత 11 సం.రాలుగా మొండికే స్తున్నారు. ఒకే కుటుంబం అంటూ ఇంత వివక్షతనా. సింగరేణి యాజమాన్యం ఒకే కంపెనీ ఒకే కుటుంబం అంటూ ప్రచారం మాత్రమే చేసుకుంటున్నది.కానీ ఆచరణలో మాత్రం కాంట్రాక్టు కార్మికులను రెండో తరగతి పౌరులుగా అంటరాని వాళ్ళుగా చూస్తున్నా రు.సింగరేణిసంస్థ 30 ఏండ్లుగా లాభాలుసాధించిన దానిలో పర్మినెంటు కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికుల శ్రమకూడా ఉంది.లాభాల నుంచి చెల్లించే బోనసు కాంట్రాక్టు కార్మికులకు చెల్లించడం లేదు. కంపెనీ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రతీ ఏటా జరుపు కుంటున్నారు.ఈ వేడుకలు ఘనంగా జరుపుకునే%శీ% దుకు కాంట్రాక్టు కార్మికులు ఎంతో శ్రమ చేస్తారు. కనీసం వారికి ఎలాంటి పారితోషికాలు ఇవ్వడం లేదు.చివరకు ఒక స్వీట్ ముక్క కూడా ఇవ్వ కుండా వారిని అంటరాని వాళ్లుగా దూరంగా ఉంచి నప్పుడు ఒకే కుటుంబం అని చెప్పుకునే సింగరేణి యాజమా న్యం ఇలాచేస్తే వారి ఆత్మాభిమానం ఎంత గాయప డుతుందో అర్థం చేసుకోవచ్చు.రక్షణ చర్యలు పాటించకపోవడ%శీ% వలన జరిగే ప్రమాదాలలో అనేక మంది కాంట్రాక్టు కార్మికుల మరణాలు సంభవించా యి.ఒకే కంపెనీలో జరిగిన ప్రమాదంలో చనిపోయిన పర్మినెంటు కార్మికునికి 1 కోటి రూపాయల ఎక్స్ గ్రేసియాను ఇస్తున్న యాజమాన్యం కాంట్రాక్టు కార్మికులకు రూ.5 లక్షల నుంచి.రూ.20 లక్షల వరకు చెల్లిస్తున్నారు.కంపెనీలో మరణించిన ప్రాణాలకు ఇచ్చే నష్టపరిహారంలో కూడా సింగరేణి ఇంత వివక్షత పాటించడం అమానుషమైనది.

**జే.సీతారామయ్య, 9490700954**

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# హరియాణా అసెంబ్లీ ఎన్నికల తేదీలో మార్పు

## అక్టోబర్ ఒకటికి బదులు ఐదున పోలింగ్




దిల్లీ: హరియాణా అసెంబ్లీ ఎన్నికల తేదీని కేంద్ర ఎన్నికల సంఘం సవరించింది. అక్టోబర్ 1న పోలింగ్ నిర్వహించాల్సి ఉండగా.. అక్టోబర్ 5కు మార్చింది. అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టాలని తొలుత నిర్ణయించగా.. జమ్మూకశ్మీర్తో పాటే అక్టోబర్ 8న ఫలితాలు వెల్లడించనున్నారు.
బిష్ణోయ్ కమ్యూనిటీ నుంచి వచ్చిన వినతి మేరకు ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. తమ మూలపురుషుడు గురు జంబేశ్వర్ స్మారకంగా అసోజ్ అమావాస్య పండగను వీరు నిర్వహిస్తారు. అక్టోబర్ 2న జరిగే ఈ వేడుకలో హరియాణాతో పాటు, పంజాబ్, రాజస్థాన్కు చెందిన ఈ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారు. ఈ క్రమంలో తమ ఓటు హక్కును కోల్పోకూడదన్న ఉద్దేశంతో ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజాస్వామ్యంలో సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలన్న ఉద్దేశంతో పోలింగ్ తేదీలను మార్చినట్లు ఈసీ ఓ ప్రకటన జారీ చేసింది. హరియాణాలో 90 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 40 సీట్లను భాజపా కైవసం చేసుకుంది. దుష్యంత్ సింగ్ చౌతాలా నేతృత్వంలోని జననాయక జనతా పార్టీ (జేజేపీ)తో పొత్తు పెట్టుకుని గద్దెనెక్కింది. ప్రస్తుత ఎన్నికల్లో అధికారంలో ఉన్న భాజపా హ్యాట్రిక్ విజయంపై కన్నేసింది. అయితే తీవ్ర ప్రభుత్వ వ్యతిరేకతను ఎదుర్కొంటోంది. మరోవైపు ప్రతిపక్ష కాంగ్రెస్.. పదేళ్లుగా అధికారంలో ఉన్న భాజపాను ఓడించి ఈసారి ఎలాగైనా గద్దెనెక్కాలని గట్టి పట్టుదలతో ఉంది. మరోవైపు జమ్మూకశ్మీర్లో నియోజకవర్గాల పునర్విభజన తర్వాత జమ్మూకశ్మీర్లో సీట్లు 90కి పెరిగాయి. సెప్టెంబరు 18, 25, అక్టోబరు 1న మూడు దశల్లో పోలింగ్ జరగనుంది.

# మహిళలపై నేరాలు

- కేసుల్లో వేగంగా విచారణ పూర్తి చేసి శిక్షలు విధించాలి
- తీవ్ర ఆందోళనకరం
- ప్రధాని నరేంద్ర మోదీ



కోల్కతా : దేశంలో మహిళలపై నేరాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఆడవారిపై, చిన్నారులపై జరిగే దాడులపై వేగంగా విచారణ పూర్తి చేసి శిక్షలు విధించాలని ఆయన పేర్కొన్నారు. శనివారం భారత్ మండపంలో జిల్లా న్యాయవ్యవస్థలపై జరిగిన జాతీయ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కోల్కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కళాశాలలో హత్యాచారం నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకొంది.
దేశంలో మహిళలకు భద్రత కల్పించేందుకు ఇప్పటికే చాలా చట్టాలున్నాయి. 2019లో ఫాస్ట్రాక్ కోర్టు చట్టాన్ని పాస్ చేశాం. దీనికింద సాక్షులను రక్షించే కేంద్రాలను ఏర్పాటుచేశాం. జిల్లా పర్యవేక్షక బృందాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. వీటిని తదుపరి మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉంది. అప్పుడే మహిళపై నేరాల విషయంలో వేగంగా తీర్పులు వెలువడతాయి. నేడు ఆడవారు, చిన్నారులపై జరిగే నేరాలు సమాజంలో తీవ్ర ఆందోళనకరంగా మారాయి అని ప్రధాని మోదీ అన్నారు. ఈ అమృతకాల్ సమయంలో 140కోట్ల మంది దేశ ప్రజలు అభివృద్ధి చెందిన, సరికొత్త భారత్ను చూడాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం కేసుల విచారణలో జాప్యాన్ని తొలగించేందుకు వీలుగా తీసుకొన్న చర్యలను మోదీ వివరించారు. సుప్రీంకోర్టు 75 ఏళ్ల స్మారక చిహ్నం స్టాంపు ఆయన విడుదల చేశారు.
కోల్కతాలో రెసిడెంట్ వైద్యురాలిపై హత్యాచారం ఘటన సంచలనం సృష్టించిన నేపథ్యంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. హత్యాచారం వంటి ఘటనల్లో శిక్షలు కఠినంగా ఉండేందుకు వీలుగా చట్టాలను మరింత బలోపేతం చేయాలని ఆమె కోరిన నేపథ్యంలో ప్రధాని మోదీ వ్యాఖ్యలు రావడం గమనార్హం. మరోవైపు మమతా లేఖకు కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించింది. ప్రస్తుతం ఉన్న చట్టాలు ఇలాంటి నేరాలను అదుపుచేయవచ్చని పేర్కొంది. అయితే వీటిని బలంగా అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.
కోల్కతా హత్యాచార ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఇటీవల తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. అదో భయానక ఘటన అని, తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. మహిళలపై ఇటీవల కాలంలో జరుగుతున్న నేరాల మూలాలను వెలికితీసేందుకు నిజాయతీగా ఆత్మపరిశీలన చేసుకోవాలని సమాజాన్ని కోరారు.

# అందరికీ సౌకర్యవంతమైన ప్రయాణం

## మూడు వందే భారత్ ఎక్స్ప్రెస్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని మోదీ



దిల్లీ: ఏళ్లుగా నెలకొన్న సమస్యలకు పరిష్కారం చూపడంలో భారతీయ రైల్వే ఎంతో పురోగతి సాధించిందని ప్రధాని నరేంద్రమోదీ కొనియాడారు. సమాజంలోని అన్ని వర్గాల వారికీ సౌకర్యవంతమైన ప్రయాణం అందించడమే రైల్వే లక్ష్యమని, అప్పటి వరకు ఆగేది లేదని పేర్కొన్నారు. మూడు వందేభారత్ రైళ్లను శనివారం వర్చువల్గా ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కేవలం సమస్యలకు పరిష్కారం చూపడమే కాకుండా.. రైల్వే కొత్త ఆశలు చిగురింపజేస్తోందని పేర్కొన్నారు. లఖ్నవూ- మేరఠ్, మదురై- బెంగళూ రు, చెన్నై- నాగర్కోయిల్ మధ్య వందేభారత్ రైళ్లను శనివారం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవానికి దక్షిణాది రాష్ట్రాలు వేగంగా వృద్ధి చెందడం కీలకమని పేర్కొన్నారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు పెంచిన బడ్జెట్ కేటాయింపుల వల్ల దక్షిణాదిలో రైలు రవాణా మరింత బలోపేతం అవుతుందన్నారు. వందేభారత్ రైలు వల్ల మేరఠ్- లఖ్నవూ మధ్య ప్రయాణ సమయం దాదాపు గంట మేర ఆదా అవుతుందన్నారు. అలాగే, చెన్నై ఎగ్మోర్- నాగర్కోయిల్ వందేభారత్ ఎక్స్ప్రెస్ వల్ల రెండు గంటలు, మదురై- బెంగళూరు వందేభారత్ ఎక్స్ప్రెస్ రైలు వల్ల గంటన్నర వరకు ప్రయాణ సమయం ఆదా అవుతుందని మోదీ చెప్పారు.

# ముంచుకొస్తున్న అస్నా తుఫాను

- తుఫాన్ ప్రభావంతో పలు రాంష్ట్రాల్లో వాతావరణ శాఖ హెచ్చరికలు
- 10 రాష్ట్రాలకు తుఫాన్ ఎఫెక్ట్.



న్యూఢిల్లీ : అరేబియా సముద్రంలో ఏర్పడిన అస్నా తుఫాన్ దూసుకొస్తోంది. గంటకు 13-15 కిమీ వేగంతో పశ్చిమ దిశగా అస్నా దూసుకొస్తున్నట్లు కేంద్ర వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తర వాయువ్య దిశగా క్రమంగా కదులుతోందని పేర్కొన్నారు. అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా మారి అది కాస్తా తుఫాన్గా మారింది. 24 గంటల్లో తీరం దాటే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. ఈ తుఫాన్ ఎఫెక్ట్ 10 రాష్ట్రాలకు ఉంది. అందులో.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఉన్నాయి. మరోవైపు.. ఆంధ్రా తీరప్రాంతాలు మేఘావృతమై ఉన్నాయని.. ఈ అర్ధరాత్రికి ఉత్తర ఆంధ్రప్రదేశ్, దక్షిణ ఒడిశా ప్రాంతాలను దాటుతుందని భావిస్తున్నారు.

ఆంధ్రా, తూర్పు తెలంగాణ భారీ వర్షాల హెచ్చరిక

అల్పపీడనం క్రమంగా పశ్చిమ దిశగా కదులుతుంది. దీని కారణంగా కోస్తాంధ్ర, తూర్పు తెలంగాణాలో ఈరోజు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే.. రాయలసీమ, కర్ణాటక, దక్షిణ ఛత్తీస్గఢ్, ఉత్తర ఒడిశా, దక్షిణ విదర్భ పరిసర ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రేపు కూడా.. తెలంగాణ, విదర్భతో పాటు పరిసర ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మరోవైపు.. కోస్తాంధ్ర, తెలంగాణాలో ఈరోజు రెడ్ వార్నింగ్ జారీ చేశారు. రేపు కూడా విదర్భలో రెడ్ అలర్ట్ అమలులో ఉండనుంది.

ఈ రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం..

రేపు అల్పపీడనం ఉత్తరం వైపు పయనిస్తే మధ్యప్రదేశ్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. అలాగే.. సెప్టెంబర్ 2-3 తేదీలలో పంజాబ్, రాజస్థాన్లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే.. అల్ప పీడన ప్రభావంతో ఈరోజు ఢిల్లీలో తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉందని.. రేపు మరుసటి రోజు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

అస్నా అరేబియా సముద్రం నుండి వాయువ్య దిశగా కదులుతోంది..

సైక్లోనిక్ తుఫాను అస్నా.. ఈశాన్య అరేబియా సముద్రంలో ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు. ఇది గంటకు 13-15 కిలోమీటర్ల వేగంతో పశ్చిమ దిశగా కదులుతోంది. దీని స్థానం క్రమంగా ఉత్తర అరేబియా సముద్రం నుండి వాయువ్య దిశగా కదులుతోంది. అల్పపీడన ప్రాంతం మొత్తం భారత ఉపఖండాన్ని దాటి గుజరాత్ను దాటి సముద్రాన్ని చేరుకుని తుఫాన్గా మారనుంది. ఈ క్రమంలో గుజరాత్లో ముందే హెచ్చరికలు జారీ చేశామని అధికారులు చెప్పారు. అరేబియా సముద్రంపై ఏర్పడిన అస్నా తుపానుగా మారింది. 1976 తర్వాత ఆగస్టులో అరేబియా సముద్రాన్ని తాకడం ఇదే తొలిసారి. కాగా.. ఈ తుఫాన్ కు పాకిస్తాన్ అస్నా అని పేరు పెట్టింది.

# అమెరికాకు రాహుల్ గాంధీ

- డల్లాస్.. వాషింగ్టన్ డీసీల్లో పర్యటన
- టెక్సాస్ వర్సిటీ విద్యార్థులతో ఇంటరాక్షన్
- లోక్సభ ఎన్నికల తర్వాత తొలి పర్యటన



న్యూఢిల్లీ : లోక్సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. సెప్టెంబర్ 8-10 తేదీల మధ్య ఆయన యూఎస్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వాషింగ్టన్ డీసీ, డల్లాస్లలోని టెక్సాస్ యూనివర్సిటీ సహా పలువురుని కలవనున్నారు. జూన్ నెలలో లోక్సభ ఎన్నికల తర్వాత తొలిసారిగా రాహుల్ గాంధీ అమెరికా వెళ్లబోతున్నారు. ఆయన పర్యటన వివరాలను ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చీఫ్ సామ్ పిట్రోడా పంచుకున్నారు.
రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా మారినప్పటి నుంచి 32 దేశాల్లో ఉనికిలో ఉన్న ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ఛైర్మన్గా తనకు అక్కడి ప్రవాస భారతీయులు, దౌత్యవేత్తలు, విద్యావేత్తలు, వ్యాపావేత్తలు, నాయకులు, అంతర్జాతీయ అభ్యర్థలను వచ్చాయి, మీడియాతో పాటు చాలా మంది ఆయనతో ఇంటరాక్షన్ కావాలానుకుంటున్నారు అని పిట్రోడో ఒక వీడియోలో ప్రకటించాడు. రాహుల్ యూఎస్ పర్యటనకు వస్తున్నారు. సెప్టెంబర్ 8న డల్లాస్, సెప్టెంబర్ 9, 10 తేదీల్లో వాషింగ్టన్ డీసీలో ఉంటారని, టెక్సాస్ యూనివర్సిటీ విద్యార్థులతో ఇంటరాక్షన్ ఉంటుందని, భారతీయ ప్రవాసులతో సమావేశం జరగుతుందని వెల్లడించారు.
తర్వాత రోజు రాహుల్ గాంధీ వాషింగ్టన్ డీసీలో పర్యటిస్తారు. అక్కడ థింక్ ట్యాంక్, నేషనల్ ప్రెస్ క్లబ్, ఇతరులతో సహా వివిధ వ్యక్తులతో ఇంటరాక్షన్ కానున్నారని పిట్రోడా చెప్పారు. కాంగ్రెస్ గవర్నమెంట్ ఉన్న రాష్ట్రాల ప్రజలు కూడా చాలా ఆసక్తి కలిగి ఉన్నారని, విభిన్న వ్యక్తులతో ఈవెంట్ ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. జూన్ నెలలో జరిగిన ఎన్నికల్లో రాహుల్ గాంధీ యూపీ రాయబరేలీ, కేరళ వయనాడ్ స్థానాల నుంచి ఎంపీగా గెలుపొందారు. ఆ తర్వాత వయనాడ్కి రాజీనామా చేశారు. ఈ స్థానం నుంచి ప్రియాంకాగాంధీ పోటీ చేయనున్నారు.

# వారానికి నాలుగు రోజులే పని చేయండి

## జపాన్ ప్రభుత్వం మరో వినూత్న నిర్ణయం



టోక్యో: జపాన్ పేరు వినగానే మనకు అక్కడి శ్రామిక శక్తి గుర్తొస్తుంది. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో అణుబాంబులు జపాన్లోని హిరోషిమా, నాగసాకి నగరాలను నేలమట్టం చేసినా, పట్టుదలతో ముందడుగు వేస్తూ అభివృద్ధి చెందిన దేశాల్లో ఒకటిగా నిలిచింది. అక్కడి ప్రజలు ఎంతో క్రమశిక్షణగా ఉంటూ, దేశాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూనే ఉంటారు. తాజాగా జపాన్ ప్రభుత్వం ఓ వినూత్న నిర్ణయం తీసుకుంది. ఉద్యోగులు వారానికి నాలుగు రోజులు మాత్రమే పని చేయాలని పేర్కొంది. ఈ విధానం అన్ని సంస్థల్లో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని జపాన్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.
ఈ విధానాన్ని 2021లోనే అమలు చేయాలని జపాన్ నిర్ణయం తీసుకుంది. ఆదేశాలు కూడా జారీ చేసింది. అయితే చాలా సంస్థలు ఈ విధానాన్ని వ్యతిరేకించాయి. ఇలా చేయడం వల్ల అభివృద్ధి విషయంలో కొంత కాలానికి జపాన్ వెనుకపడే ప్రమాదం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశాయి. కేవలం 8శాతం సంస్థలే దానిని అనుసరించాయి.
మిగిలిన సంస్థలు కూడా తమ ఉద్యోగులతో వారానికి నాలుగుసార్లు మాత్రమే పని చేయించుకోవాలని ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీని ద్వారా ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉంటుందని తెలిపింది. సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల్లో మరింత మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించవచ్చని వివరించింది. ఈ విధానంతో నిరుద్యోగిత రేటు కొంతైనా తగ్గే అవకాశం ఉందని అభిప్రాయపడింది. అంతే కాకుండా తక్కువ పని దినాలు ఉండడం వల్ల కుటుంబంతో ఎక్కువ సమయం గడుపుతూ పిల్లల పెంపకంపై దృష్టి పెట్టే అవకాశం ఉంటుందని పేర్కొంది.
జపాన్లో ఎక్కువశాతం ఉద్యోగస్తులు ఓవర్ టైం డ్యూటీలు చేయడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు ఎదుర్కొంటున్నారని ఓ నివేదిక వెల్లడించింది.
వారానికి నాలుగు పని దినాల విధానాన్ని ప్రస్తుతం టోక్యోలోని అకికో యోకోహామా అనే సంస్థ పాటిస్తోంది. దీని ప్రకారం తమ ఉద్యోగులకు శని, ఆదివారాలతో పాటు బుధవారం హాలిడే ఇస్తోంది. ఈ విధంగా చేయడం వల్ల ఉద్యోగులు ఒత్తిడికి గురి కాకుండా చురుగ్గా పని చేస్తున్నట్లు అక్కడి యాజమాన్యం పేర్కొంది. అంతే కాకుండా తక్కువ పని దినాలు ఉండటంతో ఉద్యోగులు మరింత వేగంగా పనులను పూర్తి చేస్తున్నారని వెల్లడించింది.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పద్మశాలి సంఘం అధ్యక్షుడు



- పద్మశాలీలకు దామాషా ప్రకారం రాజకీయ అవకాశాలు కల్పించండి
- చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించండి
- పద్మశాలి భవన నిర్మాణానికి సహకరించండి
- తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమవరపు మురళి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని తెలంగాణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కమవర్తపు మురళి కలిశారు. రాష్ట్రంలో చేనేత కార్మికులు పద్మశాలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చేనేత జౌళీ వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి 20 రోజుల క్రితం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామర్థపు మురళి తెలంగాణ రాష్ట్రంలో పద్మశాలీలు చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రెండు రోజుల క్రితం 90 కోట్ల రూపాయల విడుదల చేసి చేనేతకార్మికులను ఆదుకునేందుకు ముందుకు వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా గత ప్రభుత్వం కోకాపేటలో మనకు కేటాయించిన స్థలంలో పద్మశాలి భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయించి పద్మశాలి భవనం పూర్తి చేయాలని కోరారు.

# భారత్‌కు కాదు..

# చైనాతో ఇతర దేశాలకు సమస్యే

## కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్



డిల్లీ: పొరుగు దేశం చైనాపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్తో పాటు ప్రపంచంలోని వివిధ దేశాలు చైనా నుంచి సమస్యలు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. వాటితో పోలిస్తే భారత్కు ఉన్న సమస్య ఇంకాస్త ఎక్కువని తెలిపారు. ఆంగ్ల పత్రిక ఎకనామిక్ టైమ్స్ నిర్వహించిన ఈవెంట్లో ఈమేరకు ఆయన శనివారం మాట్లాడారు.
సరిహద్దు వివాదం కారణంగా చైనాతో మనకు సమస్య ఉంది. అలాగని చైనాతో మనకు మాత్రమే కాదు. ప్రపంచంలోని పలు దేశాలూ తలనొప్పి ఎదుర్కొంటున్నాయి. ప్రపంచంలో ఏమూలకు వెళ్లినా ఆ దేశం గురించి చర్చించుకుంటూ ఉంటారు. యూరప్ వెళితే చైనా నుంచి ఎదురవుతున్న ఆర్థిక, జాతీయభద్రత ముప్పు గురించి ప్రస్తావిస్తారు. అమెరికా వెళ్లినా ఇదే సమస్య. కాబట్టి చైనాతో భారత్కు మాత్రమే సమస్య అని భావించకూడదు అన్నారు జై శంకర్.
దశాబ్దాల క్రితం ప్రపంచదేశాలు చైనా సమస్యను పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు అదే పెద్ద సమస్యగా మారింది. ప్రపంచ దేశాలతో పోల్చినప్పుడు చైనాతో మనకున్న సమస్యను మరింత తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుంది. మరీ ముఖ్యంగా సరిహద్దు పంచుకుంటున్నందున భారత్ వంటి దేశాలు అందుకు తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది అని జైశంకర్ పేర్కొన్నారు. ఆ దేశం నుంచి పెట్టుబడుల గురించి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. చైనా నుంచి పెట్టుబడులు ఆహ్వానించకూడదని గానీ, ఆ దేశంతో వాణిజ్య సంబంధాలు నెరపకూడదని గానీ ప్రభుత్వం అనుకోవడం లేదన్నారు. అక్కడినుంచి వచ్చే పెట్టుబడుల విషయంలో నిశిత పరిశీలన అవసరమన్నారు. కేవలం చైనా నుంచి వచ్చే పెట్టుబడులు మాత్రమే కాదు, ఏ పెట్టుబడుల విషయలోనైనా ఆచితూచి వ్యవహరించాల్సిన అవసరం ఉందని జైశంకర్ పేర్కొన్నారు

# ఇరు దేశాల మధ్య సంబంధాల్లో హసీనా అప్పగింతే కీలకం



## భారత్-బంగ్లాదేశ్ సంబంధాలపై ప్రభావం

న్యూఢిల్లీ : భారత్తో బంగ్లాదేశ్ ద్వైపాక్షిక సంబంధాల సరికొత్త అధ్యాయం ప్రారంభంలో మాజీ ప్రధాని హసీనా అప్పగింత అంశం కీలక పాత్ర పోషిస్తుందని బీఎన్పీ (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ) తేల్చిచెప్పింది. ఈ విషయాన్ని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మిర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంగిర్ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆమెకు భారత్లోనే ఆశ్రయం కొనసాగితే భవిష్యత్తులో ఇరు దేశాల సంబంధాలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. న్యూఢిల్లీతో బలమైన సంబంధాలను బీఎన్పీ కోరుకుంటోందని ఆయన తెలిపారు. గతంలో ఉన్న విభేదాలను మరిచి తాము ముందుకు వెళ్లాలనుకుంటున్నామన్నారు.
భారత భద్రతకు ముప్పు కలిగించే ఎటువంటి చర్యలనైనా తమ భూభాగంపై అనుమతించబోమన్నారు.ఒక వేళ బీఎన్పీ ప్రభుత్వం బంగ్లాదేశ్లో అధికారం చేపడితే అదానీతో గతంలో అవామీ లీగ్ కుదుర్చుకొన్న ఒప్పందాన్ని పునః సమీక్షిస్తామని ఆలంగిర్ తేల్చిచెప్పారు. ఆ ఒప్పందం బంగ్లాదేశ్ ప్రజలపై తీవ్రమైన ఒత్తిడి తెస్తోందన్నారు. ఇక బంగ్లాదేశ్ ప్రజలను అర్థం చేసుకోవడంలో భారత్ దౌత్యం విఫలమైందని అభిప్రాయపడ్డారు. ప్రజా తిరుగుబాటుతో హసీనా ప్రభుత్వం కూలిపోయినా.. న్యూదిల్లీ బీఎన్పీతో సంప్రదింపులు జరపడంలేదని తెలిపారు. ఇప్పటికే అమెరికా, చైనా, యూకే, పాకిస్థాన్ తమను సంప్రదించాయని గుర్తు చేశారు. మైనార్టీ రక్షణ బంగ్లాదేశ్ అంతర్గత విషయమని తేల్చిచెప్పారు. హిందువులపై దాడులు జరుగుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. వాటిల్లో చాలా వరకు రాజకీయ ప్రేరితమైనవి వెల్లడించారు. ఏడాదిలోగా దేశంలో ఎన్నికలు జరిగి కొత్త ప్రభుత్వం ఏర్పడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్లో చేసిన నేరాలు, అవినీతికి షేక్ హసీనా ఢాకాలో కచ్చితంగా విచారణను ఎదుర్కొని తీరాల్సిందేని పేర్కొన్నారు. ఆమెకు , అవామీలీగ్పార్టీకి అండగా నిలిస్తే.. తమ దేశంలో భారత్పై అభిప్రాయం దెబ్బతింటుందన్నారు. ఇప్పటికే పలు మార్లు బీఎన్పీ హసీనా అప్పగింత డిమాండ్ను తెరపైకి తెచ్చింది. కొన్ని వారాల క్రితం ఆలంగిర్ డిమాండు చేశారు. భారత్ నుంచి ఆమె బంగ్లా విజయాన్ని అడ్డుకునేందుకు కుట్రలు పన్నుతున్నారని అప్పట్లో ఆరోపించారు. హసీనా హయాములో రిజర్వేషన్లపై విద్యార్థులు చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో వందల మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రమంలో మృతుల కుటుంబాలు పోలీసులను ఆశ్రయించాయి. వారి కుటుంబసభ్యుల మరణాలకు హసీనానే కారణమని ఆరోపిస్తూ ఫిర్యాదులు చేశాయి. దీంతో మాజీ ప్రధాని, ఆమె అనుచరులపై పోలీసులు 31 కేసులు నమోదు చేశారు.



# హైడ్రా హడల్

తెలంగాణ బ్యూరోప్రతినిధి:హైడ్రా బుల్డోజర్ చెరువుల్లో నిర్మాణాలు జరిపిన వారి నుంచి అనుమతులు ఇచ్చిన వారి పైనె మళ్లిన విషయం తెలిసిందే. అయితే చెరువుల్లో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులు ఎవరెవరో ఆరా తీసి మరీ 50 మందికి పైగా అధికారులను లిస్ట్ అవుట్ చేయడం జరిగింది. మొత్తానికి అధికారుల గుండెల్లో హైడ్రా రైళ్లు పరిగెత్తిస్తోంది. తాజాగా సైబరాబాద్ ఈవోడబ్ల్యూ వింగ్ అధికారులు ఆరుగురు అధికారులపై కేసులు నమోదు చేశారు. వారిలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏకు చెందిన అధికారులు ఉన్నారు. ఆరుగురు అధికారులపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. చందానగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ సుధామ్స్.. బాచుపల్లి ఎంఆర్ఓపై కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే మేడ్చల్ మల్కాజిగిరి ల్యాండ్ రికార్డ్స్ హెచ్ఎండీఏ అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్‌పై కేసు నమోదు చేశారు. హెచ్ఎండీఏ సిటీ ప్లానర్ రాజకుమార్ పై కేసు నమోదైంది. హైడ్రా సిఫారసుల మేరకు ఆయా అధికారులపై కేసులు నమోదు చేయడం జరిగింది. హైదరాబాదులో చెరువుల్లో కట్టడాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకున్నారు. ఆరుగురు అధికారులపై పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. హైదరాబాద్‌లో కేసులను సీపీ అవినాష్ మహంతి నమోదు చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ రామకృష్ణపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఫుల్ పవర్స్‌తో హైడ్రా దూకుడుగా వ్యవహరిస్తోంది. కమిషనర్ రంగనాథ్ అధ్వర్యంలో 72 బృందాలను ఏర్పాటు అయ్యాయి. అదనపు సిబ్బందితో హైడ్రా మరింత స్ట్రాంగ్‌గా తయారైంది. ఇకపై నోటీసులు నుంచి కూల్చివేతల వరకూ అన్ని హైడ్రా డైరెక్షన్‌లోనే జరుగనున్నాయి. త్వరలోనే హైడ్రా పోలీస్ స్టేషన్ సైతం ఏర్పాటు కానుంది. గతంలో ఇరిగేషన్, మున్సిపల్ శాఖలతో నోటీసులు ఇప్పించగా.. ఇకపై హైడ్రా పేరుతోనే నోటీసులు జారీ కానున్నాయి. ముందుగా చెరువుల్లో నిర్మాణాలకు అనుమతించిన అధికారులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. వారందరినీ హిట్ లిస్ట్‌లో చేర్చి మరీ చుక్కలు చూపిస్తోంది. ఇప్పటికే 50 మంది అధికారుల చిట్టాను సిద్ధం చేసిన హైడ్రా అధికారులు ఇప్పుడు ఆరుగురిపై ఏకంగా క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

# విద్యా శాఖకు మంత్రిని కేటాయించాలి

● నాణ్యమైన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత ● పేద విద్యార్థులు చదువుకోవడం రేవంత్‌కు ఇష్టం లేనట్టుంది ● 25 వేల టీచర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి ● విద్యార్థులు లేరంటూ 1,864 స్కూళ్లను మూసేసే కుట్ర ● విద్యారంగ సమస్యలపై ఆందోళన చేపడతాం ● కాంగ్రెస్ సర్కార్ పై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**తెలంగాణ బ్యూరోప్రతినిధి:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల విద్యను తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులను చదువుకు దూరం చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు లేరన్న కారణంతో ఈ ఏడాది దాదాపు గా 1,864 స్కూళ్లను మూసివేసే ప్రయత్నం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయి. అదే నిజమైతే ఇంతకన్నా ఆందోళన చెందాల్సిన అంశం మరొకటి లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకుండా స్కూళ్లను మూసి వేయాలని భావిస్తుండటం సిగ్గుచేటన్నారు. 2024లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య అంతకుముందు ఏడాదితో పోల్చుకుంటే దాదాపు 2.4 లక్షలు తగ్గింది. ఇది రాష్ట్ర విద్యారంగానికి ప్రమాద సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు. 8 నెలల కాలంలోనే ప్రభుత్వ విద్యను కాంగ్రెస్ సర్కార్ అస్తవ్యస్తం చేసిందని మండిపడ్డారు. అసలు ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతుందో గుర్తించి ఆ సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిద్రావస్థలో ఉండటంతోనే ఈ దుస్థితి దాపురించిందన్నారు. ప్రధానంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ల సంఖ్య లేకపోవటంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో దాదాపుగా 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే వాటిని భర్తీ చేయాల్సిన అవసరముందన్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వమే సమస్యలను సృష్టిస్తోందని మండిపడ్డారు. విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేయటం, టీచర్లను డిప్యూటేషన్ మీద ఇతర స్కూళ్లకు పంపించటంతో చాలా చోట్ల విద్యార్థులకు ప్రభుత్వ విద్య దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనికి తోడు సరైన మౌలిక వసతులు లేకపోవటం, నాణ్యమైన ఆహారాన్ని అందించకపోవటం, స్కూళ్లలో, సంక్షేమ వసతి గృహాల్లో శుభ్రత, భద్రత లేని పరిస్థితి నెలకొనటంతో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలంటేనే తల్లితండ్రులు భయపడే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. గత కొన్ని రోజులుగా గురుకుల స్కూళ్లలో జరుగుతున్న సంఘటనలు, వసతి గృహాల్లో విషాహారం, భద్రత లేని పరిస్థితులు, విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఇది తెలంగాణ సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదని కేటీఆర్ అన్నారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటం ప్రభుత్వం బాధ్యత. ఆ బాధ్యత నుంచి తప్పించుకునేందుకు రేవంత్ సర్కార్ కుంటి సాకులు వెతుక్కుంటుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు ఎన్నో కార్యక్రమాలను చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. గతంలో ఎప్పుడు లేని విధంగా వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలను ప్రారంభించటంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించామని గుర్తు చేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో సన్న బియ్యంతో భోజనం పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియాన్ని ప్రవేశ పెట్టి ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా విద్యా బోధన చేపట్టేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అంతే కాకుండా మన ఊరు- మన బడి పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన విద్యను అందించేందుకు దాదాపు రూ. 7,289 కోట్ల రూపాయలను కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీ (సీఎస్ఆర్) ఫండ్స్ ద్వారా కూడా పాఠశాలలకు పక్కా బిల్డింగ్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు వ్యవస్థాగతంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలపై కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. స్కూళ్లలో డ్రాపౌట్స్‌ను నివారించేందుకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా తెచ్చామన్నారు. ఫలితంగానే గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల కోసం పోటీ పడే పరిస్థితి వచ్చిందన్నారు. కేసీఆర్ వేసిన బాటను మరింత పటిష్టం చేయాల్సింది పోయి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సోయి లేకుండా ప్రవర్తిస్తోందన్నారు. స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలు తగ్గి పోవటానికి కారణాలను అన్వేషించి వాటి నివారణపై దృష్టి పెట్టకుండా స్కూళ్లను మూసివేయటమేమిటనీ ప్రశ్నించారు. అంటే పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువు కోవటం రేవంత్ రెడ్డి సర్కార్‌కు ఇష్టం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను సృష్టించి తద్వారా విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేయాలని భావిస్తున్నారా అని కేటీఆర్ నిలదీశారు. అత్యంత ప్రాధాన్యమైన ఈ అంశాన్ని ఇంత నిర్లక్ష్యం చేస్తుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. అసలు విద్యా వ్యవస్థలో ఏం జరుగుతుందో ఈ ముఖ్యమంత్రికి తెలుసా అని కేటీఆర్ ప్రశ్నించారు. రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేడు. ముఖ్యమంత్రికి విద్యా వ్యవస్థపై పట్టింపు లేదు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఈ సీఎంకు రాజకీయాలు, డైవర్షన్ టాక్టిక్స్ తప్ప ప్రజల సమస్యలపై సోయి ఉందా అని కేటీఆర్ అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఈ అంశంపై దృష్టి పెట్టాలని కేటీఆర్ సూచించారు. వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గటానికి కారణాలు, ప్రభుత్వ విద్య ను బలోపేతం చేయటానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేసేందుకు విద్యావేత్తలు, మంత్రులతో కూడిన కమిటీ వేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే విద్యారంగ సమస్యలపై దృష్టి సారించకపోతే బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వ విద్యను దూరం చేస్తామంటే ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదన్నారు. ప్రభుత్వం అందించే విద్య పైనే ఆధారపడిన నిరుపేద లక్షలాది విద్యార్థుల తల్లితండ్రులకు అన్యాయం చేస్తామంటే వారే ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని కేటీఆర్ అన్నారు

# ఉత్తమ్ నోరు అదుపులో పెట్టుకో

మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి



**తెలంగాణ బ్యూరోప్రతినిధి:** నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి హెచ్చరించారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో అవినీతి జరిగిందని జరిగిందంటూ మాజీ సీఎం కేసీఆర్‌పై ఆయన ఉపయోగించిన పదజాలంపై తీవ్రంగా స్పందించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. పట్టపగలు నోట్లకట్టలతో దొరికిన దొంగలు మీరేనని.. రేవంత్‌ని అనాల్సిన మాటలు ఉత్తమ్ కుమార్‌రెడ్డి బీఆర్ఎస్‌పై వాడుతున్నారని విమర్శించారు. రేవంత్‌ని అనడం చేతగాక కేసీఆర్‌పై ఏడుస్తున్నారన్నారు. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన మీరు డెకాయిట్లని.. పదేళ్లు ప్రజాసంక్షేమం కేసీఆర్ పాటుపడ్డారన్నారు. ఉత్తమ్ భాష మార్చుకోవాలని హితవు పలికారు. ఎప్పుడూ ఇలాంటి మాటలు కేసీఆర్ మమ్మల్ని మాట్లాడనివ్వలేదన్నారు. నీకంటే వెనక వచ్చిన వాడు సీఎం పదవి గుంజుకుంటే చేతగాని దద్దమ్మ ఉత్తమ్ అంటూ మండిపడ్డారు. రాష్ట్రంలోనే డెకాయిట్ల పరిపాలన సాగితుందని.. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ నాయకుల కమీషన్లు , దోపిడీ గురించి ప్రజలు చెబుతారన్నారు. ఏళ్లుగా కట్టిన ప్రాజెక్టుల నుంచి నీటిని అందించడం చేతగాక అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారన్నారు. నీటి కోసం, విద్యుత్ కోసం ధర్నాలు జరుగుతున్నాయని.. ముందు వాటి గురించి మాట్లాడాలన్నారు. అడ్డగోలుగా మాట్లాడితే నిన్న రేవంత్‌కి పడ్డ చీవాట్లు ఉత్తమ్‌కి తప్పవన్నారు. తిట్ల దండకం మాట్లాడితే చీవాట్లు తప్ప ఉత్తమ్ సీఎం కాలేరన్నారు. సాగునీటి ధర్నాలు ఇలానే కొనసాగితే యాసంగి నాటికి ప్రజల్లో తిరగలేరన్నారు. ప్రజాధనంతో హెలికాప్టర్లలో తిరుగుతూ ఉత్తమ్ సొల్లు మాట్లాడుతున్నారని.. సాగునీరు అందించలేక ఇరిగేషన్ మంత్రిగా విఫలం అయ్యారని మండిపడ్డారు. చేతకాకపోతే మంత్రి పదవిపై ఉత్తమ్ పునరాలోచన చేయాలన్నారు. కాళేశ్వరం నీటిని అందించకపోతే కాంగ్రెస్ నాయకులకు రైతులతో దెబ్బలు తప్పవని.. రైతాంగ సమస్యలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయన్నారు. ఆదుకోవాలని రైతుల నుండి విజ్ఞప్తులు వస్తున్నాయని.. త్వరలోనే రైతాంగ సమస్యలపై కేసీఆర్ కార్యచరణ ప్రకటిస్తారన్నారు. ప్రభుత్వం మెడలు వంచి రైతులను ఆదుకునేలా చేస్తామన్నారు.

# రేవంత్ సిగ్గుపడు

● ఆడపిల్లలు రోడ్డెక్కి ధర్నా చేస్తుంటే ఈ ప్రభుత్వం ఉన్నట్టా..? లేనట్టా..?

మాజీ మంత్రి హరీశ్‌రావు



**తెలంగాణ బ్యూరోప్రతినిధి:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సిగ్గుపడాలి రేవంత్ రెడ్డి.. ఆడపిల్లలు రోడ్డెక్కి ధర్నా చేస్తుంటే ఈ ప్రభుత్వం ఉన్నట్టా..? లేనట్టా..? అని నిలదీశారు. ఆడపిల్లలు రెండు కిలోమీటర్లు నడిచి జాతీయ రహదారి మీద ధర్నా చేస్తే ఈ ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు స్పందన లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాలోని పాలమాకుల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డితో కలిసి హరీశ్‌రావు సందర్శించారు. పిల్లల బాధ తెలుసుకోవాలని ఇక్కడికి వచ్చాం. పిల్లల కళ్లలో నీళ్లు కారిపోతున్నాయి. దుఃఖాన్ని ఆపులేకపోతున్నారు. భయంతో వణికిపోతున్నారు. ఇప్పటికే విపరీతంగా కర్రలు విరిగిపోయేలా కొడుతున్నారని ఏడుస్తున్నారు. పిల్లల పరిస్థితి చూస్తుంటే మా కళ్లల్లో కూడా నీళ్లు ఆగలేదు. అన్నంలో పురుగులు వస్తున్నాయని చెబితే, వాటిని తీసేసి తినండిని టీచర్లు చెబుతున్నారని పిల్లలు చెప్పారు. పాఠాలు సరిగా చెప్పడం లేదు. మంచి భోజనం లేదు. కనీస సౌకర్యాలు కూడా లేవని పిల్లలు బాధపడుతున్నారు. ఒక జత బట్టలు మాత్రమే ఇచ్చారని ఆరో తరగతి పిల్లలు చెబుతున్నారు. బుక్స్ కూడా ఇవ్వలేదు. బట్టలు రావు.. పుస్తకాలు రావు.. కడుపు నిండా భోజనం పెట్టే పరిస్థితి లేదు. గతంలో కేసీఆర్ సన్నబియ్యంతో భోజనం పెడితే.. ఇవాళ గొడ్డుకారంతో భోజనం పెడుతున్నారు. ప్రతి రోజు కోడిగడ్డు ఇవ్వాలని ఉంది. వారానికి రెండుసార్లు ఇస్తున్నారు. ఆ కోడిగుడ్లు వాసన వస్తున్నాయని, వాటిని తినకలేకపోతున్నామని పిల్లలు బాధపడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఈ ప్రభుత్వంలో కస్తూర్బా విద్యాలయాలతో పాటు ఇతర గురుకులాలను నిర్లక్ష్యం చేస్తున్నారు. విషాహారం తిని పిల్లలు ఆస్పత్రుల పాలవుతున్నారు. ఇప్పటి వరకు 500 మంది దాకా ఆస్పత్రి పాలయ్యారు. 38 మంది చనిపోయారు. ఒక వైపు పాము కాట్లు, మరో వైపు ఎలుకలు కొరుకుతున్నాయి. అయినా ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రామాయంపేట ఎస్సీ గురకులంలో 11 మంది, నల్లగొండ బీసీ గురుకులంలో 13 మంది విద్యార్థులను ఎలుకలు కొరకడంతో వారు ఆస్పత్రి పాలయ్యారు. ఒకప్పుడు తెలంగాణ గురుకులాలు దేశానికి ఆదర్శంగా ఉండేవి. ఇవాళ తల్లిదండ్రులు కూడా కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. కులం పేరుతో దూషిస్తున్నారని పిల్లలు చెబుతున్నారు. ఇప్పటికైనా రివ్యూ చేయండి.. టీచర్లందరిని మార్చండి. నాణ్యమైన భోజనం పెట్టండని రాష్ట్ర ప్రభుత్వానికి హరీశ్‌రావు సూచించారు

# స్థానిక సంస్థల ఎన్నికలపై రాజకీయ పార్టీలతో ఎస్ఈసీ భేటీ

● పార్టీల సలహాలు, సూచనలు, అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరిస్తామని వెల్లడి ● 12, 769 పంచాయతీలకు జరుగునున్న ఎన్నికలు ● మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు ● నాలుగైదు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను పూర్తి చేస్తామని వెల్లడి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి శనివారం రాజకీయ పార్టీల నేతలతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. మాసబ్‌ట్యాంక్‌లోని ఎన్నికల కమిషన్ కార్యాలయంలో మధ్యాహ్నం మూడు గంటలకు జరిగిన ఈ సమావేశానికి గుర్తింపు పొందిన పలు పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ మేరకు వారికి ఇప్పటికే ఆహ్వానాలు అందాయి. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై కమిషనర్ పార్థసారథి వారితో కూలంకశంగా చర్చించారు. ఇప్పటికే వార్డుల వారీగా ఓటర్ల జాబితా తయారీ తుది దశకు చేరుకోవడంతో పార్టీల సలహాలు, సూచనలు, అభ్యంతరాలు, ఫిర్యాదులు అందజేయాల్సిందిగా కోరారు. కాగా..రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీల పదవీ కాలం ముగిసి ఇప్పటికే ఏడు నెలలు గడిచిపోయింది. ఈ సమావేశంలో వాటి ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితా ఖరారు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, తదితర కీలక అంశాలపై రాజకీయ పార్టీలతో ఆయన చర్చించనున్నారు. ఓటర్ జాబితా తయారీ అనంతరం ప్రభుత్వం నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన వివరాలు అందిన వెంటనే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. అక్టోబర్ చివరి వారంలో లేదా నవంబర్ మొదటి వారంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అన్నివిధాలా సమాయత్తం కావాలని జిల్లా కలెక్టర్లను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి ఇప్పటికే ఆదేశించారు. ఈ మేరకు ఆయన గురువారం హైదరాబాద్ నుంచి పలు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రక్రియ ఏర్పాట్లను చేపట్టాలని ఆదేశించారు. నాలుగైదు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తిచేస్తామని చెప్పారు. ముందుగా మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని, అనంతరం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికలు ఉంటాయని స్పష్టం చేశారు. శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే స్థానిక సంస్థల ఎన్నికలు సున్నితత్వమైనవని పార్థసారథి చెప్పారు. ఓటరు జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వంటి ప్రక్రియలను తక్షణమే పూర్తిచేయాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబరు 6న ముసాయిదా ఓటరు జాబితా వెలువరించి అభ్యంతరాలను స్వీకరించి 21న తుది ఓటరు జాబితా విడుదల చేయాలని చెప్పారు. జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ముందుగానే సరి చూసుకోవాలన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రం పరిధిలో 600 ఓటర్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల సంఖ్య దాటితే అదనపు పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని సూచించారు

# కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు వ్యవసాయం పై అవగాహనలేదు

● కుంభకోణం లో వున్నా ఉత్తమ కుమార్ రెడ్డి జైలు కి వెళ్లడం ఖాయం
● బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు..



**తెలంగాణ బ్యూరోప్రతినిధి:** అసలు అవగాహనే లేదు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లకు.. కుంభకోణం లో వున్నా ఉత్తమ కుమార్ రెడ్డి జైలు కి వెళ్లడం ఖాయం అని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హన్మకొండ, బాలసముద్రం లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కుంభకోణం లో వున్నా ఉత్తమ కుమార్ రెడ్డి జైలు కి వెళ్లడం ఖయమని తెలిపారు. ఇది వరంగల్ అడ్డ ఏదిపడితే ఆదిమాట్లాడితే మర్యాదగా ఉండదన్నారు. మీరు చేసిన కుంబకోణంలో కాంగ్రెస్ పార్టీ వారు మీకు మద్దతుగా లేరన్నారు. అందుకే కేసీఆర్ పై పడి మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ పట్టించుకుంటాదనే ఆశ తో ఇలా మాట్లాడుతున్నావ్ అంటూ మండిపడ్డారు. నీ ఆటలు సాగవు.. నువ్వు జైలు కి పోవడం ఖాయమన్నారు. నీకు సిగ్గు, షేరం ఉంటే సివిల్ సప్లై మీద ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడు అంటూ సవాల్ విసిరారు. నువ్వు చేసిన కుంబకోణం మే నీకు ఉరితాడు అవుతాదన్నారు. ఒక్కప్పుడు నీటి పరిస్థితి ఇలా ఉందో ఇప్పుడు ఇలా ఉందొ ప్రజలు గమనించాలన్నారు. అసలు అవగాహనే లేదు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే లకు అంటూ మండిపడ్డారు. మరో వైపు వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్ట్ పైన ఒక ఆలోచన చేసింది కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ వారికీ అవగాహనా లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. 4000 కోట్ల ప్రాజెక్ట్ ఉంటే,కాంగ్రెస్ వారు వచ్చి 10000 ల కోట్ల కి పెంచారాని ప్రతిపక్ష నాయకలు ఆ రోజులలో తెలిపారని అన్నారు. టీడీపీ, కాంగ్రెస్ లో శ్రీహరి వున్నారు.. ఇప్పుడు కూడా వారితోనే ఉన్నాడన్నారు. శ్రీహరి నీ విజ్ఞప్తి చేస్తున్న దేవాదాయ ప్రాజెక్ట్ గురించి మీ నోటి ద్వారా మాట్లాడిన వ్యక్తి నువ్వు ఇప్పుడు ఏం చేస్తున్నావ్ అని ప్రజలు ప్రశ్నినిస్తున్నారు. శ్రీహరి మీరు పార్టీ మారిన, మాట తప్ప కూడాదు ఆది పద్ధతి కాదన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ నీ నిలదీస్తునారు అని ప్రతీ నెలకో కొత్త నాటకం తీసుకస్తున్నారని తెలిపారు. మీరు ఎన్ని నిందలు వేసిన, చిల్లర వేషాలు వేసిన ప్రజలు మిమ్ముల్ని నిలదీస్తూనే వుంటారని తెలిపారు. వ్యవసాయం పైన కనీస అవగాహనా లేదు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అంటూ రాజయ్య అన్నారు. సిగ్గు,శెరం లేకుండ కనీస అవగాహనా లేకుండా దేవాదాయల ప్రాజెక్ట్ పైన మాట్లాడుతున్నారు కాంగ్రెస్ వారు అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. రైతులా పరిస్థితి ఆగమ్య గోచరంగా కనిపిస్తుందన్నారు. కేసీఆర్ పాలనాలో చెరువులు, కుంటలు ఎప్పుడు నిండు కుండల కనిపించేవన్నారు. కడియం శ్రీహరి ఏ ఎండకు ఆ గొడుగు పట్టేవాడంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కడియం శ్రీహరి తన ప్రయోజనాలకోసం ఘనపూర్ నియోజకవర్గం నీ తాకట్టు పెట్టాడు. కాంట్రాక్టర్లతో మాట్లాడటం, పైసలు తీసుకోవడం ఇవే చేసాడని అన్నారు. దేవాదాయ ప్రాజెక్ట్ లో ఎక్కువ అవినీతి చేసి సంపాదించినది కడియం శ్రీహరి అని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి, కేసీఆర్ కి వెన్నుపోటు పొడిచిన దద్దమ్మ నువ్వు అన్నారు. సిగ్గు షేరం నీకు ఉంటే ఇప్పటికయినా బీ అర్ ఎస్ పార్టీ నుండి గెలిచినా పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ నుండి పోటి చేసి గెలువు అంటూ సవాల్ విసిరారు. జీవితం చివరికి వచ్చావు, పోయే కాలంలో ప్రజలకు మంచి చేసి మంచి పేరు తెచ్చుకో అన్నారు

# హామీ మేరకు రామగుండం కొత్త పవర్ ప్లాంట్

● రామగుండం థర్మల్ బీ పవర్ ప్లాంట్‌ను పరిశీలించిన మంత్రులు..
● పవర్ ప్లాంట్ మంత్రులకు అధికారుల వివరణ



**తెలంగాణ బ్యూరోప్రతినిధి:** ఇచ్చిన హామీ మేరకు రామగుండం పవర్ ప్లాంట్ స్థలంలో కొత్త ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు వచ్చామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కరీంనగర్ జిల్లా రామగుండం థర్మల్ బీ పవర్ ప్లాంట్ ను మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. పవర్ ప్లాంట్ గురించి అధికారులు మంత్రులకు వివరించారు. నేను పాదయాత్ర ఇక్కడ చేసినప్పుడు ప్లాంట్ ని చూసానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే పవర్ ప్లాంట్ ని పునః ప్రారంభం చేస్తానని మాట ఇచ్చామన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఈ పవర్ ప్లాంట్ స్థలంలో కొత్త ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు వచ్చామని తెలిపారు. సీఎం రేవంత్ తో చర్చించామన్నారు. 800 మెగావాట్ల సామర్థ్యంతో కొత్త థర్మల్ పవర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. అనంతరం రామగుండం నుంచి సింగరేణి ఆర్జీ 1 ఏరియా లోని మేడిపల్లి మిని ఓసిపి పరిశీలిస్తున్నారు. అనంతరం అక్కడి నుంచి రామగుండం సెక్టార్ 2 లో స్కిల్ సెంటర్ ప్రారంభోత్సవం చేయనున్నారు. మధ్యాహ్నం రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ లో అమృత్ 2.0 పథకం, టి.యూ.ఎఫ్.ఐ.డి.సి అభివృద్ధి పనుల శంకుస్థాపన చేయనున్నారు. భట్టితో పాటు రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర బీసి సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వున్నారు.

# విహెచ్ పాత్రికేయ జీవితం స్వర్ణయుగం

● వయోధిక పాత్రికేయ సంఘం వ్యవస్థాపక ఉపాధ్యక్షులు వి హనుమంతరావు
● (విహెచ్) శతజయంతి కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి



**తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:** వయోధిక పాత్రికేయ సంఘం వ్యవస్థాపక ఉపాధ్యక్షులు వి హనుమంతరావు (విహెచ్) పాత్రికేయ జీవితం స్వర్ణయుగమని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. విహెచ్ స్వాతంత్ర్యం తరువాత స్వాతంత్ర్యానికి ముందు జర్నలిజాన్ని చూశారని గుర్తు చేశారు. దేశంలో జర్నలిజం మంచి వైపు పయనించేందుకు రూపొందించే మార్గదర్శకులుగా విహెచ్ ఉన్నారని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. డిఎన్ వ్యవస్థాపకులు, వయోధిక పాత్రికేయ సంఘం వ్యవస్థాపక ఉపాధ్యక్షులు వి.హనుమంతరావు శతజయంతి కార్యక్రమం వయోధిక పాత్రికేయ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ రెడ్డి, ఆత్మీయ అతిథులుగా రాజ్యసభ మాజీ సభ్యులు కెవిపి. రామచంద్రరావు, ప్రముఖ విశ్లేషకులు పరకాల ప్రభాకర్, వీక్షణం సంపాదకులు ఎన్.వేణుగోపాల్ హాజరయ్యారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విశాలాంధ్ర విలేకరిగా తన వృత్తిని ప్రారంభించిన విహెచ్ ఒక ప్రత్యామ్నాయ జర్నలిజానికి నాంది పలికిన వ్యక్తుల్లో ఒకరని కొనియాడారు. విశాలాంధ్ర స్థాపించిన అనంతరం ఆనాటి పరిస్థితుల్లో సమాజాన్ని ఇంకా ముందుకు తీసుకుపోయేందుకు ప్రత్యామాయ మార్గాలైనా కమ్యూనిస్టు జర్నలిజానికి నాంది పలికిన ముఖ్యులలో కూడా ఒకరన్నారు. జర్నలిజం ప్రజల ప్రయోజనాలను ఉద్దేశించిందే తప్ప మరొకటి కాదని ఆయన స్పష్టం చేశారు. కమ్యూనిస్టు పార్టీ రెండుగా వీడిపోయిన సమయంలో పుచ్చలపల్లి సుందరయ్యను అభిమానించే విహెచ్ సిపిఐ(ఎం)కు వెళ్లారని తెలిపారు. పార్టీ వేరైనా వృత్తి ఒకటే అయినందున ఆయన విశాలాంధ్ర హనుమంతరావుగా కమ్యూనిస్టు పార్టీ రాజకీయాలను పరిశీలిస్తూ ఉండేవారని గుర్తు చేశారు. సమాజ శ్రేయస్సు, సమాజాభివృద్ధి కాంక్షించే మార్గంలో ఆయన జీవితమంతా ప్రయోగాలతో నిండిందని వివరించారు. విశాలాంధ్ర పాత్రికేయులలో లోక్ మొట్టమొదటిసారిగా ప్రెస్ గ్యాలరీ సీటులో కూర్చొన్న పాత్రికేయుడిగా విహెచ్ తెలిపారు. ఎపియూడబ్లుజె ఏర్పాటులో ఆయన పాత్ర ఉన్నదన్నారు. తెలుగు జర్నలిజంలో ఆర్థిక అంశాల మీద సామాజిక కోణం నుంచి ఆలోచించిన ప్రథముడు విహెచ్ అన్నారు. శతజయంతి సందర్భంగా వయోధిక పాత్రికేయులతో చర్చించి విహెచ్ స్మృతిగా ఏదైనా చేసేందుకు కృషి చేస్తానని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కెవిపి రామచంద్రరావు మాట్లాడుతూ ఆనాడు పాత్రికేయ జీవితం ముళ్లబాటగా ఉండేదన్నారు. తాను, విహెచ్ కలిసి జర్నలిస్టుల మెడికల్ బిల్లులు మంజూరు, జర్నలిస్టు వయోధికులకు హెల్త్ ఇన్సూరెన్స్ ప్రకటించాలని దివంగత సిఎం వైఎస్ కోరగా, ఆయన ఆరోగ్యశ్రీ పరిధిలో చేర్చి అమలు చేశారన్నారు. మంచి విలువలతో కూడిన జర్నలిజం కోసం భవిష్యత్తు జర్నలిస్టుల కోసం సెమినార్లు, ఓరియెంటేషన్ తరగతులు నిర్వహించడమే విహెచ్ నిజమైన నివాళి అన్నారు. ఎన్.వేణుగోపాల్ మాట్లాడుతూ ఆగస్టు 30 నుంచి విహెచ్ శతజయంతి ప్రారంభమవుతున్న సందర్భంగా ఏడాది పొడవునా ఆయన పాత రచనలను వీక్షణం సంచికలో ప్రతి నెలా ప్రచురిస్తామన్నారు. ఆయన రచనలు, వ్యక్తిత్వంపై సదస్సు నిర్వహిస్తామని, వ్యాస సంకలనం తీసుకువస్తామన్నారు. విహెచ్ 92 ఏండ్ల జీవితంలో , అందులో 75 ఏండ్లు ప్రజా జీవితం, 65 ఏండ్లుకుపైగా పత్రికా రచన, 5 వేలకుపైగా వ్యాసాలు , 20కిపైగా పుస్తకాలు రాశారని తెలిపారు. ఆయన సమాజానికి ఎంతో ఇచ్చారని, సమాజమే ఆయనకు ఇవ్వవలిసింది ఇవ్వలేదని అనిపిస్తుందని వేణుగోపాల్ పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్టు ఉదయ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వయోధిక పాత్రికేయ సంఘం కార్యదర్శి కె.లక్ష్మణరావు, విహెచ్ సతీమణి సరళాదేవి, ఆయన కుమారుడు జర్నలిస్టు డైరీ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకయ్యే కరెంట్ ఖర్చంతా నాదే

బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు



**తెలంగాణ బ్యూరోప్రతినిధి:** గణేష్ మండపాలకయ్యే కరెంట్ ఖర్చంతా నేనే చెల్లిస్తా అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై కరీంనగర్ సీపీ అభిషేక్ మొహంతి ఆధ్వర్యంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమీక్షలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గణేశ్ మండప నిర్వాకులారా%%. నవరాత్రి దీక్షలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. నేను ఉదాహరణ%%.30 ఏళ్లుగా నిత్యం భగవంతుడిని పూజిస్తున్నా అన్నారు. గణేష్ మండపాలకయ్యే కరెంట్ ఖర్చంతా నేనే చెల్లిస్తా అని కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే గణేష్ మండపాలకయ్యే కరెంట్ కేవలం కీరంనగర్ వాసులకు మాత్రమే అని తెలుస్తుంది. మండప నిర్వాహకులను విద్యుత్ శాఖ ఇబ్బంది పెట్టొద్దని విజ్ఞప్తి చేశారు. నిమజ్జనం రోజే కాకుండా 9 రోజులపాటు కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. హెల్త్ డిపార్ట్ మెంట్ ప్రత్యేకంగాట అంబులెన్స్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రశాంతంగా ఉత్సవాలు జరుపుకుందామని తెలిపారు. కరీంనగర్ ను ఆదర్శంగా నిలుపుదామన్నారు

# గాంధీలో ఆమరణ నిరాహార దీక్ష

● కొనసాగిస్తున్న బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ ● జక్కని సంజయ్ కుమార్ నేత
● హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వరుల దీక్ష ● పరామర్శించిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ రావు

**తెలంగాణ బ్యూరో ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ఘనంగా చేపట్టి 43% రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నేతల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. గాంధీ ఆసుపత్రిలో బీసీ ఆజాద్ యూత్ ఫెడరేషన్ అధ్యక్షుడు జక్కుల సంజయ్ నేత, హిందూ బీసీ మహాసభ అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్ ల ఆరోగ్య పరిస్థితిపై బిఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఆమరణ నిరాహార దీక్ష పై ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. శనివారం ఉదయం గాంధీ ఆసుపత్రికి వెళ్లిన మాజీ ఎంపీ వినోద్ కుమార్.. దీక్ష చేస్తున్న జక్కని సంజయ్ కుమార్ నేత, బత్తుల సిద్దేశ్వరులు లను పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏడు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నా ఏమాత్రం పట్టించుకోకపోవడం బీసీల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.





# నట సింహా
# నట స్వర్ణోత్సవం

- నేడు చలన చిత్ర సీమలో పండుగ
- భారీగా హాజరు కానున్న భారతీయ తారాగణం

**జై బాలయ్య.. అని వినిపిస్తేనే ఓ ఊపు వస్తుంది. అంతలా బాలకృష్ణ అభిమానులకే కాక తెలుగు జనాలకు దగ్గరయ్యారు. తన సినిమాలతో ప్రేక్షకులని మెప్పిస్తూ వరుస హిట్లు కొడుతూ, మరో పక్క హిందూపురం ఎమ్మెల్యేగా మూడు సార్లు గెలిచి హ్యాట్రిక్ కొట్టి ఫుల్ ఫామ్‌లో ఉన్న బాలయ్య బాబు మరోవైపు బసవతారకం హాస్పిటల్ ద్వారా ఎంతోమంది క్యాన్సర్ పేషంట్స్‌కి చికిత్స అందిస్తూ రియల్ హీరో అనిపించుకుంటున్నారు. బాలకృష్ణ 14 ఏళ్ళ వయసులోనే ఎన్టీఆర్ తాతమ్మ కల సినిమాతో నటుడిగా సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చారు. అప్పట్నుంచి 50 ఏళ్లుగా సినిమాలు చేస్తూ, ఎన్నో రకాల పాత్రలతో ప్రేక్షకులని మెప్పిస్తూ వస్తున్నారు. ఇప్పుడు ఉన్న సీనియర్ స్టార్ హీరోల్లో కూడా ఇన్నేళ్ల సినీ కెరీర్ ఎవరికీ లేదు. తాతమ్మ కల 29 ఆగస్టు 1974లో రిలీజయింది. దీంతో నందమూరి బాలకృష్ణ నట ప్రస్థానం మొదలుపెట్టి 50 ఏళ్ళు కావస్తుండటంతో ఓ పక్క అభిమానులు, మరో పక్క సినీ పరిశ్రమ బాలయ్య స్వర్ణోత్సవ సంబరాలు సెలబ్రేట్ చేయనున్నారు.**

నందమూరి బాలకృాఎష్ణ మొదటిసారిగా వెండితెరపై నటించిన సినిమా 'తాతమ్మకల', 50 సంవత్సరాల క్రితం అంటే ఆగస్టు 30, 1974లో విడుదలైంది. ఈ సినిమాకి తన తండ్రి లెజెండరీ నటుడు ఎన్.టి. రామారావు దర్శకుడు, అలాగే ఇందులో రెండు విభిన్న పాత్రలు కూడా చేశారు. బాలకృాఎష్ణ లెజెండరీ నటుడు, తండ్రి ఎన్టీఆర్ తో, అప్పట్లో ప్రఖ్యాత నటీమణిగా పేరుపొందిన భానుమతితో కలిసి ఈ 'తాతమ్మ కల' సినిమాలో నటించారు. భానుమతికి మనవడిగా కనిపిస్తారు బాలయ్య. అయితే ఈ సినిమాలో మొదటి సన్నివేశంలో బాలకృాఎష్ణని తండ్రి ఎన్టీఆర్ దర్శకత్వం చేస్తూ నడుచుకుంటూ రమ్మని చెప్పారు. బాలకృాఎష్ణకి అద్దాలు లేని ఒక కళ్ళద్దాల ఫ్రేమ్ పెట్టుకోమన్నారు, నడిచి రమ్మన్నారు. బాలకృాఎష్ణ అప్పుడు 'నిండు మనసులు'లో ఎన్టీఆర్ ఎలా నడుస్తారో అలా నడుచుకుంటూ వస్తున్నారు. వెంటనే ఎన్టీఆర్ కట్ చెప్పారట. నేను నడిచి రమ్మన్నది ఒక స్టూడెంట్ లా, అంతేకానీ రౌడీలా కాదు, వెళ్లి మళ్ళీ స్టూడెంట్ లా నడుచుకుంటూ రా' అని చెప్పారట. అది మొదటి సన్నివేశం, తండ్రి ఎన్టీఆర్ అలా బాలకృాఎష్ణకి మొదటి దర్శకుడిగా తర్ఫీదు ఇచ్చారని చెవుతూ వుంటారు. ఆ సినిమాలో మొదటగా నటించిన బాలకృాఎష్ణ 50 ఏళ్ళు నటుడిగా ఈ ఆగస్టు 30కి పూర్తి చేశారు. అయితే బాలకృాఎష్ణ నటించిన 'తాతమ్మ కల' సినిమాకి ఇంకో ప్రత్యేకత వుంది. ఆ సినిమాలో ఎన్టీఆర్ బహుసంతానం ఉండాలని అనే విధంగా వచ్చే మాటలు పెట్టారు. అలాగే బాలకృాఎష్ణ, భానుమతి లకి నలుగురు కొడుకులు, ఒక కుమార్తె. అలాగే నిజ జీవితంలో కూడా ఎన్టీఆర్ కి చాలామంది సంతానం అనే విషయం అందరికీ తెలిసిన విషయమే. సినిమాలో వివాదాస్పద అంశాలు, అభ్యంతరక సన్నివేశాలు ఉంటే సెన్సార్ సమస్యలు రావడం పరిపాటే. సెన్సార్ సూచనలతో సినిమా సీన్లను మారుస్తుంటారు. ఆ సినిమా విడుదల అయ్యే సమయంలో కేంద్ర ప్రభుత్వం కుటుంబ నియంత్రణకై కృాఎషి చేస్తున్న సమయంలో, ఈ సినిమాలో ఫ్యామిలీ ప్లానింగ్ను వ్యతిరేకిస్తూ భానుమతితో డైలాగ్స్ అందుకు వ్యతిరేకంగా ఉండటం అలాగే భూ సంస్కరణలను కూడా వ్యతిరేకిస్తూ ప్రభుత్వ విధానాలను విమర్శించేలా డైలాగ్స్ ఉన్నాయి. దాంతో ఈ సినిమాపై అసెంబ్లీలో తీవ్రమైన చర్చ జరిగింది. ఫలితంగా తాతమ్మ కల సినిమాను రెండు నెలలు నిషేధించారు. దీంతో విడుదలైన అన్ని కేంద్రాల్లో 50 రోజులు పూర్తి చేసుకున్న తర్వాత సినిమాలో అభ్యంతరకర సన్నివేశాలు ఉన్నాయని బ్యాన్ చేయడం తాతమ్మకల మూవీకే జరిగింది. అప్పుడు అందులో సన్నివేశాలకు ఎన్టీఆర్ వివరణ ఇచ్చారు. కుటుంబ నియంత్రణకు, భూ సంస్కరణలకు తాను వ్యతిరేకం కాదని, దేశంలోని ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేస్తే అవి అవసరం లేదనేది, తాను చెప్పదలుచుకున్న కథని ఆ సినిమాలో సరిగ్గా చెప్పలేకపోయాను, ప్రేక్షకులు సరిగ్గా అర్థం చేసుకోలేకపోయారు అని ఆ సినిమాని 50 రోజులకు తనే ఆవుచేశారు. మళ్ళీ కొన్ని మార్పులు, చేర్పులులతో మరోమారు రీ షూట్ చేసి ఆ చిత్రాన్ని జనవరి 8, 1975లో విడుదలచేశారు. మొదటిసారి విడుదలైనప్పుడు బాలకృాఎష్ణకి పి సుశీల ప్లేబాక్ పాడారు, కానీ మళ్ళీ విడుదల చేసినప్పుడు మాధవపెద్ది రమేష్ తో పాడించారు. ఎన్టీఆర్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో బాలకృాఎష్ణతోపాటు నందమూరి హరికృాఎష్ణ కూడా నటించారు. అలాగే సినిమాలో కూడా ఇంకొన్ని మార్పులు చేర్పులు చేశారు. ఇలా బాలకృాఎష్ణ మొదటి సినిమా రెండు సార్లు విడుదల కావటం అప్పట్లో విపరీతంగా చర్చించుకున్నారు. ఆ తర్వాత 'రామ్ రహీమ్' నుంచి 'సింహం నవ్వింది' వరకూ ఎన్నో సినిమాల్లో కీలక పాత్రల్లో మెప్పించారు.



## ద్విపాత్రల్లో

ముఖ్యంగా బాలయ్య ద్విపాత్రాభినయం చేసిన సినిమాలెన్నో. తొలిసారి 'అపూర్వ సహోదరులు' సినిమాతో బాలయ్య డ్యూయల్ రోల్ ప్రస్థానం మొదలైంది. ఆ తర్వాత 'రాముడు-భీముడు', 'బ్రహ్మర్షి విశ్వామిత్ర', 'ఆదిత్య 369', 'మాతో పెట్టుకోకు', 'శ్రీకృాఎష్ణార్జున విజయం', 'పెద్దన్నయ్య', ' సుల్తాన్', 'చెన్న కేశవరెడ్డి', 'అల్లరి పిడుగు' ఇలా చాలా చిత్రాల్లో ద్విపా త్రాభినయంతో అలరించారు.

## స్వర్ణోత్సవ వేడుకలు

అటు, బాలయ్య సినీ రంగ ప్రవేశం చేసి 50 వసంతాలు పూర్తన సందర్భంగా హైదరాబాద్ హైటెక్స్ నోవోటెల్ హోటల్లో సెప్టెంబర్ 1న (ఆదివారం) స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకలకు మెగాస్టార్ చిరంజీవి సహా పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరు కానున్నారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సైతం ఈ కార్యక్రమానికి హాజరు కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ వేడుక కోసం భారీగా ఏర్పాట్లు సాగుతున్నాయి.

## వారసత్వంగా రాజకీయాల్లో కూడా

మరో పక్క తండ్రి వారసత్వంగా రాజకీయాల్లో కూడా కొనసాగుతున్నారు. ఇకపోతే సినిమాల్లో, రాజకీయాల్లో తండ్రిలా ఎదిగిన బాలకృాఎష్ణ సామాజిక సేవల్లో కూడా పాల్గొంటూ తన మంచి మనసును చాటుకుంటుంటారు. ముఖ్యంగా.. బసవతారకం పేరుతో క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్గా సేవా రంగంపైనా తనదైన ముద్ర వేశారు. కనుక ఇన్ని ఘనతల సాధించిన నేపథ్యంలో తెలుగు చిత్ర పరిశ్రమ బాలకృాఎష్ణను సెప్టెంబరు 1న ఘనంగా సన్మానించనుంది.

## ప్రత్యేక ఆహ్వానితులుగా

టాలీవుడ్లో 50 ఏళ్ల ఈ జర్నీని పురస్కరించుకుని సెప్టెంబర్ 1న హైదరాబాద్లో జరగనున్న ఈ భారీ ఈవెంట్ కు టాలీవుడ్, రాజకీయ వర్గాలకు చెందిన వారు హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పవన్ కళ్యాణ్, ఇతర సినీ నటులు, రాజకీయ ప్రముఖులు పాల్గొనే అవకాశాలు ఉన్నాయి.

## ప్రత్యేక ఇన్విటేషన్ కార్డు

కాగా, నందమూరి బాలకృాఎష్ణ స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా ఓ ప్రత్యేక ఇన్విటేషన్ కార్డును డిజైన్ చేసినట్లు తెలుస్తోంది. ఆయన సినీ ప్రస్థానం వివరాలను ఈ కార్డులో పొందుపరిచారు. 1974 నుంచి 2024 వరకూ బాలయ్య తన కెరీర్లో 109 సినిమాలు చేసినట్లు తెలిపారు. ఆయన సినిమాలు రూ. 10 లక్షల నుంచి రూ. 250 కోట్ల వరకూ వసూళ్లు రాబట్టాయని, కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న ఆయనకు.. ఫ్యాన్స్ 10 ఫీట్ల నుంచి 108 ఫీట్ల కటౌట్స్ పెట్టారని అన్నారు. అలాగే, ఆయన సినిమాలు 100 నుంచి 1000 రోజులు ఆడిన రికార్డు క్రియేట్ చేశాయని.. అటు సినిమాల్లోనూ, ఇటు పాలిటిక్స్లోనూ రాణించారని ఇన్విటేషన్లో పేర్కొన్నారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలుపొందారని వివరించారు.








# విరాట్ కోహ్లి కంటే జో రూట్ అత్యుత్తమం



భారత క్రికెటర్లపై అక్కసు వెల్లగక్కడంలో పాకిస్థాన్ మాజీ క్రికెటర్లతో పాటు ఇంగ్లండ్ ప్లేయర్లు ఎప్పుడూ ముందుంటారు. టీమిండియా ప్లేయర్ల కంటే తమ ఆటగాళ్లే గొప్ప అంటూ తరుచూ వ్యాఖ్యలు చేస్తుంటారు. అయితే అవన్నీ భారత్తో సిరీస్ లేదా మ్యాచ్లు జరిగే సమయంలో అంటుంటారు. కానీ ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ ఈ సారి భిన్నంగా టీమిండియా అభిమానులను హర్ట్ చేసేలా ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లి కంటే జో రూట్ అత్యుత్తమం అంటూ అర్థం వచ్చేలా మైకేల్ వాన్ ట్విటర్లో పోస్ట్ చేశాడు. గణాంకాలు వివరిస్తూ పోస్ట్ పెట్టాడు. "టెస్టు ఫార్మాట్లో కోహ్లి 191 ఇన్నింగ్స్లో 49.16 సగటుతో 8848 పరుగులు చేశాడు. 29 సెంచరీలు, 30 హాఫ్ సెంచరీలు బాదాడు. అత్యధిక స్కోరు 254. ఇక జో రూట్ 264 ఇన్నింగ్స్లో 50.72 సగటుతో 12274 పరుగులు చేశాడు. 33 సెంచరీలు, 64 హాఫ్ సెంచరీలు సాధించాడు. అత్యధిక స్కోరు 254" ఈ గణాంకాలను మైకేల్ వాన్ ఓ పేపర్ మీద రాసి పోస్ట్ చేసి.. మార్నింగ్ ఇండియా అంటూ క్యాప్షన్ రాసుకొచ్చాడు. దీనికి కోహ్లి అభిమానులు కౌంటర్ ఇస్తున్నారు. వన్డే, టీ20ల గణాంకాలు కూడా మెన్షన్ చేయాలని కామెంట్లు చేస్తున్నారు. అలాగే పరిమిత ఓవర్ల క్రికెట్లో కోహ్లి సెంచరీలతో రూట్ సెంచరీలను పోల్చాలని పేర్కొంటున్నారు. వన్డేల్లో కోహ్లి 283 ఇన్నింగ్స్లో 58.18 సగటులో 13906 పరుగులు చేశాడు. 50 సెంచరీలు, 72 హాఫ్ సెంచరీలు బాదాడు. ఇక రూట్ 160 ఇన్నింగ్స్లో 47.61 సగటుతో 7516 పరుగులు సాధించాడు. 16 శతకాలు, 39 అర్ధశతకాలు మాత్రమే బాదాడు. కాగా, శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో జో రూట్ శతకం సాధించిన విషయం తెలిసిందే. దీంతో టెస్టుల్లో ఇంగ్లండ్ తరఫున అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్గా కుక్ (33) సరసన నిలిచాడు.

# అవని పోరాటం ఎంతో మందికి స్ఫూర్తి

## కారు ప్రమాదంతో ఆమె కథ మారింది







పారిస్ వేదికగా జరుగుతున్న పారాలింపిక్స్లో శుక్రవారం భారత్ స్వర్ణంతో సహా ఏకంగా నాలుగు పతకాలు సాధించింది. షూటింగ్లో మూడు, పరుగు పందెంలో ఓ పతకం నెగ్గింది. ఉమెన్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఎస్హెచ్-1 విభాగంలో అవని లేఖర స్వర్ణం, మోనా అగర్వాల్ కాంస్యం పతకాలు అందుకున్నారు. మెన్స్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మనీశ్ నర్వాల్ రజతం సాధించాడు. మహిళల టీ-35 100 మీటర్ల పరుగులో ప్రీతి పాల్ కాంస్యం గెలిచింది. షూటర్ అవని లేఖర వరుసగా రెండు పారాలింపిక్స్ స్వర్ణం సాధించిన అథ్లెట్గా చరిత్ర సృష్టించింది. టోక్యో పారాలింపిక్స్లో ఆమె స్వర్ణం, కాంస్యం నెగ్గింది. అయితే అవని పోరాటం ఎంతో మందికి స్ఫూర్తిగా నిలుస్తోంది. అవని.. రాజస్థాన్లోని జైపుర్కు చెందినది. పదేళ్ల పాటు ఆమె జీవితం హాయిగా సాగింది. కానీ 11 ఏళ్ల వయస్సులో జరిగిన కారు ప్రమాదం ఆమె జీవితాన్ని మలుపు తిప్పింది.

నడుము కింద భాగం చచ్చుపడిపోయింది. వీల్చైర్కే పరిమితమైంది. కానీ ఆమె తండ్రి ప్రోత్సాహంతో ఆటల వైపు మళ్లింది. అయితే అవని ఆది నుంచి షూటింగ్లోనే శ్రమించలేదు. తొలుత ఆమె ఆర్చరీలో శిక్షణ పొందింది. తర్వాత తుపాకి చేతపట్టింది. 2008 ఒలింపిక్స్ స్వర్ణ విజేత అభినవ్ బింద్రా స్ఫూర్తితో ఆమె షూటింగ్ ఎంచుకోవడం విశేషం.

2015లో అవని పారా జాతీయ ఛాంపియన్గా నిలిచింది. ఆ తర్వాత ఆమె వెనుదిరిగిచూడలేదు. క్రమంగా అంతర్జాతీయ వేదికలపై సత్తాచాటింది. ప్రపంచ రికార్డులు బద్దలుకొట్టింది. అయితే పారిస్ పారాలింపిక్స్ ముంగిట ఆమె తీవ్రంగా శ్రమించింది. శస్త్రచికిత్స చేయించుకుని తిరిగి గన్ పట్టుకోవడానికి విపరీతంగా కష్టపడింది. రాళ్ల కారణంగా తీవ్రమైన నొప్పిని ఎదుర్కొంటున్న ఆమె ఈ ఏడాది మార్చిలో శస్త్రచికిత్సతో పిత్తాశయాన్ని తొలగించుకుంది.రెండు నెలలు విశ్రాంతి తీసుకుంది. ఆ తర్వాత క్రమంగా కోలుకుని విశ్వక్రీడలకు సిద్ధమై పసిడి సాధించింది. 10మీ.ఎయిర్ రైఫిల్ మిక్స్డ్ టీమ్ ప్రోన్ ఎస్హెచ్1, మహిళల 50మీ.రైఫిల్ 3 పొజిషన్స్లోనూ అవని పోటీపడనుంది.

# నేటి భారత షెడ్యూల్ ఇదే.!




పారిస్ వేదికగా జరుగుతున్న పారాలింపిక్స్లో రెండో రోజు భారత్కు పతకాలతో హోరెత్తించింది. స్వర్ణంతో సహా ఏకంగా నాలుగు పతకాలు సాధించింది. ఉమెన్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఎస్హెచ్-1 విభాగంలో అవని లేఖర స్వర్ణం, మోనా అగర్వాల్ కాంస్యం పతకాలు అందుకున్నారు.

మెన్స్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో మనీశ్ నర్వాల్ రజతం సాధించాడు. మహిళల టీ-35 100 మీటర్ల పరుగులో ప్రీతి పాల్ కాంస్యం గెలిచింది.అయితే బ్యాడ్మింటన్లో మాత్రం భారత్కు మిశ్రమఫలితాలు ఎదురయ్యాయి. సుహాస్ యతిరాజ్, నితీశ్ కుమార్ సెమీఫైనల్స్ చేరుకున్నారు. మానసి జోషి, మనోజ్ సర్కార్ పారాలింపిక్స్ నుంచి నిష్క్రమించారు. అలాగే నారాయణ జోడీకి నిరాశే మిగిలింది. తెలుగు పారా అథ్లెట్ నారాయణ కొంగనపల్లె-అనిత జోడీ..రోయింగ్ మిక్స్డ్ పీఆర్3 డబుల్ స్కల్స్ ఈవెంట్లో ఫైనల్ చేరలేకపోయింది. టేబుల్ టెన్నిస్లో భవీనాబెన్ పటేల్, సోనాల్బెన్ పటేల్ మహిళల డబుల్స్ డబ్ల్యూడీ-10 విభాగంలో పతక రౌండుకు అర్హత సాధించలేకపోయారు.అయితే ఇవాళ పతకాల జోరును కొనసాగించడానికి మన క్రీడాకారులు **సిద్ధమయ్యారు. నేటి భారత షెడ్యూల్ వివరాలు..**

షూటింగ్: పురుషుల 10మీటర్ల ఎయిర్ రైఫిల్ స్టాండింగ్ ఎస్హెచ్1 క్వాలిఫికేషన్ (స్వరూప్)- మధ్యాహ్నం 1, ఫైనల్- మధ్యాహ్నం 3.45 గంటలకు; షూటింగ్: మహిళల 10మీటర్ల ఎయిర్ పిస్టల్ ఎస్హెచ్1 క్వాలిఫికేషన్ (రుబీనా)- మధ్యాహ్నం 3.30, ఫైనల్- సాయంత్రం 6.15 గంటలకు. సైక్లింగ్: మహిళల సీ1-3 500మీ.టైమ్ ట్రయల్ క్వాలిఫయింగ్ (జ్యోతి)- మధ్యాహ్నం 1.30, ఫైనల్- సాయంత్రం 5.05 గంటలకు; సైక్లింగ్: పురుషుల సీ1-3 1000మీ.టైమ్ ట్రయల్ క్వాలిఫయింగ్ (షేక్ అర్షద్)- మధ్యాహ్నం 1.49, ఫైనల్- సాయంత్రం 5.32 గంటలకు. ఆర్చరీ: మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ప్రిక్వార్టర్స్ (సరిత స ఎలెనోరా)- రాత్రి 7 గంటలకు. ఆర్చరీ: మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ప్రిక్వార్టర్స్ (శీతల్ స మారియానా)- రాత్రి 8.59 గంటలకు, పతక రౌండ్లు- రాత్రి 11.13 నుంచి. అథ్లెటిక్స్: పురుషుల జావెలిన్ త్రో ఫైనల్ (పర్వీన్ కుమార్)- రాత్రి 10.30 గంటలకు.

# రవీంద్ర జడేజా బెస్ట్ ఫీల్డర్

- మైదానంలో ఏ చోటనైనా ఫీల్డింగ్ చేయగల చురుకుదనం జడ్డూ సొంతమన్న జాంటీ రోడ్స్
- అందుకే ఆధునిక క్రికెట్లో అత్యుత్తమ ఫీల్డర్ జడేజానే అంటూ వ్యాఖ్య
- బంతిని ఫీల్డర్ ఎంత త్వరగా చేరుకున్నాడనే విషయమే ఫీల్డింగ్లో ది బెస్ట్ అన్న మాజీ క్రికెటర్
- ఈ విషయంలో ఆధునిక క్రికెట్లో జడ్డూను ఎవరు అధిగమించలేరంటూ కితాబు



టీమిండియా ఆల్రౌండర్ రవీంద్ర జడేజాపై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్, ప్రో క్రికెట్ లీగ్ బ్రాండ్ అంబాసిడర్ జాంటీ రోడ్స్ ప్రశంసలు కురిపించాడు. మైదానంలో ఏ చోటనైనా ఫీల్డింగ్ చేయగల చురుకుదనం జడ్డూ సొంతమన్నాడు. అందుకే ఆధునిక క్రికెట్లో రవీంద్ర జడేజా బెస్ట్ ఫీల్డర్ అని జాంటీ రోడ్స్ పేర్కొన్నాడు. ఫీల్డర్గా నేను ఎప్పుడూ మెచ్చుకునే ఇద్దరు ఆటగాళ్లు సురేష్ రైనా, రవీంద్ర జడేజా. వారిద్దరూ అత్యుత్తమ భారతీయ ఫీల్డర్లు. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ ఆధునిక క్రికెట్ విషయానికి వస్తే, ఉత్తమ ఫీల్డర్ కచ్చితంగా రవీంద్ర జడేజానే. నేను అతనిని అత్యుత్తమ ఫీల్డర్గా పరిగణించడానికి కారణం అతను ఏ స్థానంలోనైనా ఫీల్డింగ్ చేయగలడు. అతను మిడ్ వికెట్, లాంగ్ ఆన్, షార్ట్ కవర్ ఇలా మైదానం నలుమూలల్లో ఎక్కడైనా ఉండొచ్చు. కానీ, అతనివైపు వెళ్లే బంతి వద్దకు చాలా వేగంగా వెళుతుంటాడు. బంతి అతని వద్దకు వెళ్లినప్పుడు బ్యాటర్ పరుగు తీయడానికి భయపడతాడు. అందుకే బంతిని పట్టుకోవడం లేదా విసిరేయడం కంటే ఫీల్డింగ్లో ముఖ్యమైన విషయం ఏంటంటే మీరు బంతి వద్దకు ఎంత త్వరగా చేరుకున్నారు అనేదే. ఈ విషయంలో జడేజా ది బెస్ట్ అని ప్రో క్రికెట్ లీగ్ ట్రోఫీ, జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమంలో జాంటీ రోడ్స్ అన్నారు. ఇక ఈ ఏడాది జూన్లో బార్బడోస్లో జరిగిన టీ20 ప్రపంచకప్ ఫైనల్లో దక్షిణాఫ్రికాపై గెలిచి ట్రోఫీని టీమిండియా ముద్దాడింది. ఈ విజయం తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీతో కలిసి జడేజా కూడా అంతర్జాతీయ టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, భారత్ తరఫున వన్డే, టెస్ట్ ఫార్మాట్లలో జడ్డూ ఆడనున్నాడు. ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్న రవీంద్ర జడేజా... సెప్టెంబరులో స్వదేశంలో బంగ్లాదేశ్తో జరిగే రెండు మ్యాచ్ల టెస్ట్ సిరీస్ కోసం తిరిగి భారత జట్టులోకి వస్తాడని సమాచారం. కాగా, భారత్-బంగ్లాదేశ్ మధ్య సెప్టెంబర్ 19 నుంచి చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో తొలి టెస్టు, సెప్టెంబర్ 27 నుంచి కాన్పూర్లోని గ్రీన్ పార్క్లో రెండో టెస్టు జరగనుంది.

# మరో సంచలనం

## జకోవిచ్ ఔట్



యూఎస్ ఓపెన్ గ్రాండ్స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్లో మరో సంచలనం నమోదైంది. టైటిల్ ఫేవరేట్, డిఫెండింగ్ ఛాంపియన్, సెర్బియా దిగ్గజం నొవాక్ జకోవిచ్ టోర్నీ మూడో రౌండ్లోనే ఇంటిముఖం పట్టాడు. ఆస్ట్రేలియాకు చెందిన 28వ సీడ్ అలెక్సీ పాప్రియన్ చేతిలో 6-4, 6-4, 2-6, 6-4 తేడాతో ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించాడు. గత 18 ఏళ్లలో యూఎస్ ఓపెన్లో నాలుగో రౌండ్కు చేరకుండానే జకోవిచ్ నిష్క్రమించడం ఇదే తొలిసారి. తొలి రెండు సెట్లను కోల్పోయిన జకోవిచ్ ఆ తర్వాత గొప్పగా పంజుకున్నాడు. ప్రత్యర్థిని ప్రతిఘటించి మూడో సెట్టు గెలిచాడు. కానీ నాలుగో సెట్టు చేజార్చుకుని వరల్డ్ నంబర్ 2 టోర్నీ నుంచి వైదొలిగాడు. దీంతో మరో టైటిల్ సాధించి మార్గరెట్ కోర్ట్ (24)ను దాటి.. అత్యధికంగా 25 గ్రాండ్ స్లామ్ టైటిళ్లు గెలిచిన తొలి ప్లేయర్గా చరిత్రకెక్కాలనుకున్న జకోవిచ్ ఆశలకు బ్రేక్ పడింది. కాగా, ఇటీవల జరిగిన పారిస్ ఒలింపిక్స్ ఫైనల్స్కు చేరిన ఇద్దరు స్టార్ ఆటగాళ్లు యూఎస్ ఓపెన్ ఆదిలోనే నిష్క్రమించడం గమనార్హం. పసిడి సాధించిన జకోవిచ్తో పాటు రజత పతక విజేత కార్లో స్ అల్కరాజ్ కూడా నాకౌటయ్యాడు. ప్రపంచ మూడో ర్యాంకర్ కార్లోస్ అల్కరాస్ రెండో రౌండ్లోనే వెనుదిరిగాడు. నెదర్లాండ్స్ ప్లేయర్, 74వ ర్యాంకర్ అయిన బొటిక్ వాన్డి చేతిలో అల్కరాస్ ఓటమి పాలయ్యాడు. మరోవైపు పురుషుల డబుల్స్లో రోహన్ బోపన్న-మాథ్యూ ఎబ్డెన్ (ఆస్ట్రేలియా) జంట రెండో రౌండ్లోకి ప్రవేశించింది. తొలి రౌండ్లో నెదర్లాండ్స్ జోడీ సాండర్ అరెండ్స్-రాబిన్ హాస్ పై బోపన్న-ఎబ్డెన్ జంట 6-3, 7-5తో నెగ్గింది. డబుల్స్లో యుకి బాంబ్రి-ఒలివెటి (ఫ్రాన్స్), బాలాజీ-ఆండ్రియోజి (అర్జెంటీనా) కూడా రెండో రౌండ్కు చేరారు.




## మరో ఏడాది పాటు మహేంద్ర సింగ్ ధోనీ

# ఐపీఎల్లో కొనసాగాలి

ఐపీఎల్ మెగా వేలం సందడి మొదలైంది. మెగా ఆక్షన్కు సంబంధించి నిబంధనలు ప్రకటించక ముందే మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు రిటైన్డ్ ప్లేయర్ల జాబితా గురించి పెద్దఎత్తున చర్చ సాగిస్తున్నారు. జట్ల బలాబలాల గురించి వివరిస్తున్నారు. అయితే ఈ క్రమంలో సురేశ్ రైనా చెన్నై సూపర్ కింగ్స్ గురించి కీలక వ్యాఖ్యలు చేశాడు. మరో ఏడాది పాటు మహేంద్ర సింగ్ ధోనీ ఐపీఎల్లో కొనసాగాలని రైనా అభిప్రాయపడ్డాడు. అలాగే రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్సీ అంచనాలను అందుకోలేదని, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో ఓటమి అనంతరం కెప్టెన్సీ లోపాలు బహిర్గతమయ్యాయని చెప్పాడు. ఐపీఎల్ 2024 సీజన్ ప్రారంభానికి ముందుకు ధోనీ కెప్టెన్సీ నుంచి తప్పుకోవడంతో సీఎస్కే జట్టు పగ్గాలను రుతురాజ్ అందుకున్న విషయం తెలిసిందే. రుతురాజ్ సారథ్యంలో సీఎస్కే ప్లేఆఫ్స్కు అర్హత సాధించలేకపోయింది. 14 మ్యాచ్లో ఏడు విజయాలతో పాయింట్ల పట్టికలో అయిదో స్థానంలో నిలిచింది. అయితే ప్లేఆఫ్స్కు చేరుకోవడానికి ఆర్సీబీతో జరిగిన డూ ఆర్ డై మ్యాచ్లో చెన్నై పరాజయాన్ని చవిచూసింది. ఈ ఓటమి చాలా విషయాలను వివరించిందని రైనా పేర్కొన్నాడు.

## భారత అండర్-19 జట్టులోకి

# రాహుల్ ద్రవిడ్ కుమారుడు

- స్వదేశంలో ఆస్ట్రేలియాతో మల్టీ ఫార్మాట్ సిరీస్ ఆడనున్న భారత అండర్-19 జట్టు
- సెప్టెంబర్ 21, 23, 26 తేదీల్లో పుదుచ్చేరిలో మూడు 50 ఓవర్ల మ్యాచ్‌లు
- సెప్టెంబర్ 30, అక్టోబర్ 7న చెన్నైలో రెండు 4 రోజుల మ్యాచ్‌లు
- ఈ రెండు ఫార్మాట్లకు ఎంపికైన సమిత్ ద్రవిడ్



టీమిండియా మాజీ కోచ్, కెప్టెన్ రాహుల్ ద్రవిడ్ కుమారుడు సమిత్ ద్రవిడ్ స్వదేశంలో ఆస్ట్రేలియాతో జరిగే మల్టీ ఫార్మాట్ సిరీస్ కోసం తొలిసారి భారత అండర్-19 జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఇక ఈ మల్టీ సిరీస్లో భాగంగా భారత అండర్-19 జట్టు సెప్టెంబర్ 21, 23, 26 తేదీల్లో పుదుచ్చేరిలో జరిగే మూడు 50 ఓవర్ల మ్యాచ్లలో ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో తలపడుతుంది. ఆ తర్వాత సెప్టెంబరు 30 మరియు అక్టోబర్ 7న చెన్నైలో రెండు నాలుగు రోజుల మ్యాచ్లు ఆడుతుంది.యూపీకి చెందిన మహమ్మద్ అమన్ 50 ఓవర్ల జట్టుకు కెప్టెన్గా వ్యవహరించనున్నాడు.

అలాగే మధ్యప్రదేశ్కు చెందిన సోహమ్ పట్వర్ధన్ నాలుగు రోజుల మ్యాచ్లకు జట్టుకు నాయకత్వం వహిస్తాడు. ఇదిలాఉంటే.. సమిత్ ద్రవిడ్ ఇటీవలే తన మొదటి సీనియర్ పురుషుల టీ20 క్రికెట్లోకి అరంగేట్రం చేశాడు. కర్ణాటకలో జరుగుతున్న మహారాజా టీ20 ట్రోఫీలో మైసూరు వారియర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ టోర్నీలో మిడిల్ ఆర్డర్లో బ్యాటింగ్ చేస్తున్న ద్రవిడ్ ఇప్పటివరకు ఏడు ఇన్నింగ్స్లలో 114 స్ట్రైక్ రేటుతో 82 పరుగులు చేశాడు. సమిత్ మీడియం పేస్ బౌలింగ్ కూడా చేయగలడు. అయితే, ఇప్పటివరకు అతని బౌలింగ్ వేసే అవకాశం రాలేదు.

శనివారం టోర్నీ సెమీఫైనల్లో హుబ్లీ టైగర్స్తో మైసూరు వారియర్స్ తలపడనుంది. వన్డే సిరీస్ కోసం భారత అండర్-19 జట్టు: రుద్ర పటేల్ (వైస్ కెప్టెన్), సాహిల్ పరాఖ్, కార్తికేయ, మహ్మద్ అమన్ (కెప్టెన్), కిరణ్ చోర్మలే, అభిజ్ఞాన్ కుందు (వికెట్ కీపర్), హర్వాన్ష్ సింగ్ పంగాలియా (వికెట్ కీపర్), సమిత్ ద్రవిడ్, యుధాజిత్ గుహా, సమర్థ్ , నిఖిల్ కుమార్, చేతన్ శర్మ , హార్దిక్ రాజ్, రోహిత్ రజావత్, మొహమ్మద్ ఈనాన్.

# మా దేశానికి భారత్ రావొద్దు..



వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ మెగా టోర్నీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ మోడల్లో నిర్వహించాలని, టీమిండియా పాకిస్థాన్కు వెళ్లదని ఐసీసీకి బీసీసీఐ స్పష్టం చేసింది. మరోవైపు భారత్ తమ దేశానికి రావాలని ఐసీసీని పాక్ క్రికెట్ బోర్డు ఒత్తిడి చేస్తోంది. అయితే ఐసీసీ ఛైర్మన్గా బీసీసీఐ సెక్రటరీ జై షా ఎన్నిక కావడంతో ఛాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్లో నిర్వహిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ మాజీ క్రికెటర్ డానిష్ కనేరియా కీలక వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా పాకిస్థాన్కు రావొద్దని, దుబాయ్ వేదికగా హైబ్రిడ్ మోడల్లో భారత్ మ్యాచ్లు నిర్వహించాలని పేర్కొన్నాడు. తమ దేశంలో ఆటగాళ్ల భద్రత పెద్ద ఆందోళన అని అన్నాడు. పాకిస్థాన్ పరిస్థితిని చూస్తుంటే.. భారత జట్టు పాకిస్థాన్కు రావొద్దనే చెబుతాను. పాకిస్థాన్ కూడా దీని గురించి ఆలోచించాలి. దుబాయ్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీని హైబ్రిడ్ మోడల్లో నిర్వహించేలా ఐసీసీ నిర్ణయం తీసుకుంటుందని భావిస్తున్నా. ఆటగాళ్ల భద్రతనే మొదటి ప్రాధాన్యత. గౌరవం అనేది రెండో ప్రాధాన్యతగా చూడాలి. బీసీసీఐ గొప్పగా తన పనిచేస్తోంది. వాళ్ల నిర్ణయం ఏదైనా సరే, ఇతర దేశాలు కూడా దీన్ని అంగీకరించాలి. ఛాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్లోనే జరుగుతుందని అనుకుంటున్నాను. కాగా, పాక్ క్రికెట్ బోర్డు ఆతిథ్యం ఇవ్వడానికి సిద్ధమైంది. అయితే పీసీబీ ముందుగా మౌలిక సదుపాయాలను అప్గ్రేడ్ చేయాలి. పాక్లో భద్రత పెద్ద ఆందోళన, అంతేగాక పెద్ద ప్రశ్నార్థకరం" అని డానిష్ కనేరియా పేర్కొన్నాడు.

సూర్య cinema@suryaa.com
హైదరాబాద్
ఆదివారం
1 సెప్టెంబర్ 2024


# సూర్య సినిమా



## 'సరిపోదా శనివారం'ని బ్లాక్ బస్టర్ చేసిన ఆడియన్స్ థాంక్ యూ: నాని

నేచురల్ స్టార్ నాని, క్రియేటివ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ బ్లాక్ బస్టర్ మూవీ 'సరిపోదా శనివారం'. ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్ గా, %వాజీ% సూర్య పవర్ ఫుల్ రోల్ నటించిన ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మించారు. ఆగస్ట్ 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్ గా విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ తో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని, హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ థాంక్స్ మీట్ నిర్వహించింది. నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ.. 15 రోజులు గా టీంలో ఎవరికీ నిద్రలేదు. అప్పుడు పని చేసే ఒత్తిడితో నిద్ర లేదు. ఈ మూడు రోజులు గా సక్సెస్ ఎక్సయిట్మెంట్ తో నిద్రలేదు. రిలీజ్ రోజు నుంచి ఎన్నో అభినందనలు, ప్రసంశలు వస్తున్నాయి. సినిమాని మీరంతా ఆదరిస్తాని తెలుసు. థియేటర్ లో అందరితో కలిసి ఆడియన్స్ ఎనర్జీ చూసినప్పుడు మేము ఇంకా తక్కువగా అంచనా వేశామనిపించింది. సినిమా బావుంటే తెలుగు ఆడియన్స్ తలమీద పెట్టుకుంటారని మరోసారి ప్రూవ్ చేసినందుకు థాంక్ యూ సో మచ్. ఇంత వర్షం లో కూడా అన్నీ చోట్ల హౌస్ ఫుల్స్ అవుతున్నాయంటే వి హేవ్ గ్రేటెస్ట్ ఆడియన్స్ ఇన్ ది వరల్డ్. ఆడియన్స్ అందరికీ థాంక్స్. మా టీం అందరి తరపున ఆడియన్స్ కి థాంక్స్ చెప్పడానికి కలిశాం. 'సరిపోదా శనివారం' నాట్ వీకెండ్ ఫిల్మ్.. 'సరిపోదా శనివారం' హియర్ ఫర్ లాంగ్ కాల్. లాంగ్ రన్ వుండబోతోంది. హెవీ రైన్స్ వుండి ఈ వీకెండ్ చూడలేకపోతే ఎలా ని భయపడకండి, సినిమా మీ చూట్టే వుంటుంది. మీ దగ్గరలోనే వుంటుంది, ఎప్పుడు కుదిరితే అప్పుడు చూడండి. చాలా స్పెషల్ ఎక్స్పిరియన్స్ ఇచ్చే మూవీ ఇది. సాయి కుమార్, శివాజీ రాజా గారు చాలా ముఖ్యమైన పాత్రలు పోషించారు. ఒక సోల్ యాడ్ చేశారు. బాయ్స్ కి ప్రియాంక బ్యాలెన్స్ చేసేసింది. ఎస్జే సూర్య గారి పెర్ఫార్మెన్స్ ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. మీ అందరికి కంటే ముందు సెట్ లో ఆయన పెర్ఫార్మెన్స్ ని ఎంజాయ్ చేశాను. ఆయనకి బిగ్ థాంక్స్, వివేక్ విషయంలో చాలా ప్రౌడ్ గా వుంది. అంటే సుందరానికీ రావాల్సిన బాక్సాఫీసు సక్సెస్ రాలేదనే చిన్న వెలితి వుండేది. అది కాస్త 'సరిపోదా శనివారం'తో బ్యాలన్స్ అయిపోయింది'అన్నారు.

## '35-చిన్న కథ కాదు'
## రిలేట్ అయ్యే బ్యూటీఫుల్ స్టోరీ

నివేత థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్ లో నటించిన న్యూ ఏజ్ క్లీన్ ఎంటర్‌టైనర్."35-చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమాని రైటర్ డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. "35-చిన్న కథ కాదు" సెప్టెంబర్ 6న తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ నివేత థామస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



'35-చిన్న కథ కాదు' లో మదర్ రోల్ లో కనిపిస్తున్నారు కదా..మదర్ క్యారెక్టర్ ఆఫర్ చేసినప్పుడు ఎలా అనిపించింది?

-'35-చిన్న కథ కాదు' సింపుల్ అండ్ బ్యూటీఫుల్ స్టోరీ. స్టార్ట్ టు ఫినిష్ ఆ వరల్డ్ లో కాంప్రమైజ్ లేకుండా రాసిన స్టోరీ. నివేత థామస్ కాకుండా సరస్వతి పాత్రే కనిపిస్తుంది. ఇలాంటి పాత్ర చేయడం నాకు చాలా ఇష్టం.

-ఇండియన్ సొసైటీలో 22 ఏళ్లకే ఎప్పుడు పెళ్లి చేసుకుంటారని జనరల్ గా అడుగుతారు. నేను హౌస్ వైఫ్ క్యారెక్టర్ చేయడంలో పెద్ద ప్రాబ్లమ్ లేదు. యాక్టర్ గా అన్ని పాత్రలు చేయాలి. మదర్ గా బాగా చేశాను అనే బదులు సరస్వతి పాత్రని బాగా చేశానని మీరంతా చెబితే సంతోషిస్తాను(నవ్వుతూ). నాకంటూ ఒక ప్యాట్రన్ ని సెట్ చేసుకోవడం నాకు ఇష్టం వుండదు. నివేత ఏ పాత్రనైనా చేయగలదని దర్శకులు నమ్మగలిగితే యాక్టర్ గా అంతకుమించిన ఆనందం మరొకటి వుండదు.

-ఇందులో సరస్వతి పాత్రకు నాకు ఏజ్ లో పెద్ద తేడా లేదు. సరస్వతి ఏజ్ లో నాకంటే ఏడాది చిన్నది. తనకి చిన్న ఏజ్ లోనే పెళ్లి అవుతుంది. ఆమెకి పిల్లలు ఉన్నప్పటికీ ఆమెలో ఒక చైల్డ్ నేచర్ వుంటుంది. ఇందులో యూత్ లవ్ వుంటుంది. ఇవన్నీ ఎక్స్ ప్లోర్ చేయడం నాకు చాలా ఎక్సయిటింగ్ గా అనిపించింది.

ఈ కథలో మిమ్మల్ని ఎక్సయిట్ చేసిన ఎలిమెంట్ ఏమిటి ?

-35-చిన్న కథ కాదు వెరీ రూటెడ్ స్టోరీ. డైరెక్టర్ నంద కిషోర్ కథని అద్భుతంగా రాశారు. ఇందులో తిరుపతి తిరుమల వేంకన్న స్వామి కూడా కథలో ఒక క్యారెక్టర్. కథ ఇంత రీజినల్ గా రూటెడ్ గా వుండటం నాకు చాలా నచ్చింది. డివైన్ ఫీలింగ్ అన్ని సీన్స్ లో వుంటుంది. ఎన్నోసెంట్ ఫ్యామిలీ స్టోరీ ప్రేక్షకులకు చాలా నచ్చుతుంది.

ఇది ఎడ్యుకేషన్ స్టోరీనా ?

-మ్యాథ్స్ అనేది చిన్న పార్ట్ మాత్రమే. ఇందులో చాలా మాస్ మూమెంట్స్ క్లాస్ రూమ్ నుంచే వస్తాయి. చాలా నోస్టాల్జియా మూమెంట్స్ వుంటాయి. భార్య భర్త, పిల్లలు, టీచర్ స్టూడెంట్స్ ఇలాంటి బ్యూటీఫుల్ రిలేషన్షిప్స్ గురించి చాలా అందంగా చెప్పడం జరిగింది. ఇది కె విశ్వనాథ్ గారి సినిమాలు చూసిన ఫీలింగ్ ఇస్తుంది.

35-చిన్న కథ కాదు.. టైటిల్ మార్కులని ఉద్దేశించి పెట్టినదేనా ?

-అవును. మ్యాథ్స్‌లో పిల్లలకి చాలా ఫండమెంటల్ డౌట్స్ వుంటాయి. ఇందులో మా పెద్దబ్బాయికి అన్ని సబ్జెక్ట్స్ వస్తాయి కానీ మ్యాథ్స్ లో చాలా ప్రాబ్లమ్స్ వుంటాయి. అవి చాలా మంది రిలేట్ చేసుకునేలా వుంటాయి.

## నందమూరి బాలకృష్ణ స్వర్ణోత్సవ వేడుకలకు అందరికీ ఆహ్వానం




నందమూరి బాలకృష్ణ నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తెలుగు చలన చిత్ర పరిశ్రమ భారీగా సన్నాహాలు చేస్తోంది. సెప్టెంబర్ 1న హైదరాబాద్ హైటెక్స్ నోవోటెల్ హోటల్లో తెలుగు సినీ పరిశ్రమ ఆధ్వర్యంలో గ్రాండ్ గా సెలబ్రేషన్స్ ని ప్లాన్ చేశారు. సాయి ప్రియ కన్‌స్ట్రక్షన్స్ మెయిన్ స్పాన్సర్‌గా సుచిర్ ఇండియా, వేగా జెవెల్లెర్స్, కెఎల్ఎమ్ షాపింగ్ మాల్, శ్రేయాస్ మీడియా కలిసి చేస్తున్న ఈ కార్యక్రమంలో ఎంతోమంది అతిరథమహారథులు పాల్గొనబోతున్నారు. ఈ కార్యక్రమం కోసం ఇప్పటికే ఎంతోమందికి ఆహ్వానాన్ని అందించారు. అయితే కొంతమందికి ఆహ్వానాలు అందలేదని వస్తున్న వార్తలపై తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్పందిస్తూ శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించి క్లారిటీ ఇచ్చింది. ఈ కార్యక్రమంలో కేఎల్ఎన్ కల్యాణ్, అనుపమ్ రెడ్డి, చదలవాడ శ్రీనివాస రావు, సుచిర్ ఇండియా కిరణ్, మాదాల రవి, సీ కల్యాణ్, భరత్ భూషణ్, దామోదర్ ప్రసాద్, ప్రసన్న కుమార్, శివ బాలాజీ, పరుచూరి గోపాలకృష్ణ, అశోక్ కుమార్, మాదవపెద్ది సురేష్, సుబ్బారెడ్డి, అనిల్ కుమార్ వల్లభనేని, బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

## "ఘటికాచలం" టైటిల్, ఫస్ట్ లుక్



నిఖిల్ దేవాదుల హీరోగా నటిస్తున్న సినిమా "ఘటికాచలం". ఈ చిత్రానికి కథను అందిస్తూ ఒయాసిస్ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ ఎం.సి.రాజు. "ఘటికాచలం" చిత్రాన్ని ఇంటెన్స్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిస్తున్నారు దర్శకుడు అమర్ కామెపల్లి. ఈ రోజు "ఘటికాచలం" సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు. "ఘటికాచలం" ఫస్ట్ లుక్‌లో రెండు డిఫరెంట్ లుక్స్‌లో కనిపిస్తున్నారు హీరో నిఖిల్ దేవాదుల. ఈ రెండు లుక్స్‌లో ఒకటి ఇన్నోసెంట్‌గా, మరొకటి ఇంటెన్స్‌గా కనిపిస్తోంది. టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ ఆసక్తికరంగా ఉండి "ఘటికాచలం" సినిమా మీద క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్నాయి. ఈ సినిమాలో ఈటీవీ ప్రభాకర్, ఆర్వికా గుప్తా, జోగి నాయుడు, సంజయ్ రాయ్ చుర, దుర్గాదేవి ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. త్వరలోనే "ఘటికాచలం" సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతోంది.

## 'గబ్బర్ సింగ్' అంటేనే ఓ చరిత్ర : నిర్మాత బండ్ల గణేష్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, మాస్ డైరెక్టర్ హరీశ్ శంకర్ క్రేజీ కాంబోలో చరిత్ర సృష్టించిన మూవీ 'గబ్బర్ సింగ్'. పరమేశ్వర ఆర్ట్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై నిర్మాత బండ్ల గణేష్ నిర్మించిన ఈ చిత్రం 2012లో విడుదలై కలెక్షన్ల వర్షం కురిపించి ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. ఈ చిత్రం మరో సారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 2న 'గబ్బర్ సింగ్' రీరిలీజ్ కానుంది. ఈనేపథ్యంలో రీ-రిలీజ్ ప్రెస్ మీట్ గ్రాండ్ గా జరిగింది. నిర్మాత బండ్ల గణేశ్ మాట్లాడుతూ.. నా తల్లిదండ్రులు నాకు జన్మనిస్తే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నాకు బ్రతుకుని ఇచ్చారు. పవన్ కళ్యాణ్ గారి గురించి నేను ఎంత చెప్పుకున్నా తక్కువే. నేను ఆర్థికంగా ఎంత స్థాయికి వెళ్ళినా పవన్ కళ్యాణ్ గారు లేకపోతే నాకు ఈ క్రేజ్, పేరు ఉండేది కాదు. పవన్ కళ్యాణ్ ఒక రోజు పిలిచి సినిమా నిర్మించే అవకాశం ఇచ్చారు. నన్ను నేను నమ్ములేని పరిస్థితిలో పవన్ కళ్యాణ్ గారు నమ్మారు. ఎవరు ఎన్ని చెప్పినా.. 'గణేష్ కి మాటిచ్చాను. తనతో సినిమా చేస్తానని' నన్ను నిర్మాతగా నిలనెట్టారు. ఈ సందర్భంగా మరొక్కసారి పవన్ కళ్యాణ్ గారికి పాదాభివందనాలు తెలియజేసుకుంటు న్నాను. గబ్బర్ సింగ్ ఒక చరిత్ర. రీ రిలీజ్‌కి ఇంత క్రేజ్ ఏంటని కొందరు అడుగుతున్నారు. హిందువులకు భగవద్గీత, ముస్లింలకు ఖురాన్, క్రైస్తవులకు బైబిల్ ఎంత పవిత్రమైనదో పవన్ కళ్యాణ్ అభిమానులకు గబ్బర్ సింగ్ అంత పవిత్రమైనదని వారికి చెప్పాను. గబ్బర్ సింగ్ సినిమాని అణువణువునా ప్రతి అడుగు ప్రతి మాట ప్రతిక్షణం ప్రతి కష్టం డైరెక్టర్ హరీష్ శంకర్‌కి చెందుతుంది. హరీష్ శంకర్ ఏది చెప్తే అది చేద్దాం అని పవన్ కళ్యాణ్ గారు సినిమా ప్రారంభమైన రోజునే చెప్పారు. హరీష్ శంకర్ రాబోయే పాతికేళ్ళు తెలుగు సినిమాలో నెంబర్ వన్ డైరెక్టర్‌గా వుంటారు. గబ్బర్ సింగ్ సినిమా చూస్తే మాకు దైవదర్శనం. కాబట్టి మా దైవదర్శనానికి ఆటంకం కలిగించవద్దని రిక్వెస్ట్ చేస్తున్నాం'అన్నారు.

## 'వెంకటలక్ష్మితో యాడాది కిందట' పోస్టర్ లాంచ్



టింట్ స్ప్రీ స్టూడియోస్ బ్యానర్‌పై ఆలేటి రాజేష్ నిర్మాతగా రామమూర్తి కొట్టాల దర్శకత్వంలో తెరకెక్కుతోన్న స్వచ్ఛమైన ప్రేమ కథ చిత్రం 'వెంకట లక్ష్మితో'. 'యాడాది కిందట' అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందిన ఈ చిత్రంలో రఘు గద్వాల్ హీరోగా, ప్రియాంక శ్రీ, శివ ప్రసన్న హీరోయిన్స్‌గా నటించారు. తాజాగా ఈ మూవీ టైటిల్ పోస్టర్‌ను హీరో శ్రీకాంత్ లాంచ్ చేసి సినిమా విజయం సాధించాలని కోరారు. ఈ సందర్భంగా హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ.. 'టైటిల్ చాలా బాగుంది. క్యాచీగా ఉంది. యంగ్ టీమ్ చేసిన సినిమా ఇది. షార్ట్ ఫిలింస్ తో ఫేమస్ అయిన హీరో రఘు ఈ సినిమా ద్వారా అందర్నీ ఆకట్టుకుంటాడని నమ్ముతున్నా. కంటెంట్ ఉన్న సినిమాలను తెలుగు ప్రేక్షకులు కచ్చితంగా ఆదరిస్తారు. ఇది కూడా ఓ కొత్త కంటెంట్‌తో రాబోతోందని అర్థమవుతోంది. టీమ్ అందరికీ ఆల్ ద బెస్ట్' అని చెప్పారు. చిత్ర హీరో రఘు గద్వాల మాట్లాడుతూ.. 'నూతన నటీనటులతో ఏడాది కిందట ఈ చిత్రాన్ని మొదలుపెట్టాం. ప్రమోషన్స్‌లో భాగంగా హీరో శ్రీకాంత్ గారు మాకు సపోర్ట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. శ్రీకాంత్‌గారికి మా టీమ్ తరపున స్పెషల్ థాంక్స్' అని చెప్పారు.

## 'సుబ్రహ్మణ్య' ప్రీ-లుక్ పోస్టర్



ప్రముఖ నటుడు, డబ్బింగ్ ఆర్టిస్ట్ పి.రవిశంకర్ తన కుమారుడు అద్వయ్‌ని హీరోగా పరిచయం చేసేందుకు సెకెండ్ టైమ్ మెగాఫోన్ పట్టారు. "సుబ్రహ్మణ్య" టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని తిరుమల్ రెడ్డి, అనిల్ కడియాల ప్రతిష్టాత్మకంగా ఎస్‌జి మూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం 2గా నిర్మిస్తున్నారు. ఈ మూవీ 'గుణ 369' సక్సెస్ తర్వాత తర్వాత, సోషియో-ఫాంటసీ అడ్వెంచర్ జానర్‌లో ప్రొడక్షన్ హౌస్‌కి తొలి చిత్రంగా నిలిచింది. శ్రీమతి ప్రవీణ కడియాల, శ్రీమతి రామలక్ష్మి ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ప్రొడక్షన్ హౌస్ సుబ్రహ్మణ్య ప్రీ-లుక్‌ను రివిల్ చేసింది. పోస్టర్ సినిమా కోసం క్రియేట్ చేసిన ఫాంటసీ వరల్డ్ లోకి స్నీక్ పీక్‌ను అందిస్తుంది. మూవీ ఆర్ట్‌వర్క్ గ్రాండియర్ గా వుంది. ఈ స్పెల్‌బైండింగ్ ప్రీ లుక్ సినిమాపై ఎక్సయిట్మెంట్ క్రియేట్ చేసింది. ప్రీమియం లార్జ్ ఫార్మాట్, ఐమాక్స్ థియేటర్‌లలోని ప్రేక్షకులకు అడ్వెంచర్ థ్రిల్‌ను అందించడానికి ఈ చిత్రాన్ని బిగ్ ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నారు.

## 'ప్రణయ గోదారి' నుంచి మాస్ బీట్ రిలీజ్



ప్రస్తుతం ఫీల్ గుడ్ స్టోరీస్, చిన్న చిత్రాలు, కొత్త టీం చేస్తున్న ప్రాజెక్టులు బాక్సాఫీస్ వద్ద సక్సెస్ అవుతున్నాయి. ఆ కోవలోనే న్యూ కంటెంట్‌తో రిఫ్రెషింగ్ ఫీల్‌తో రూపొందుతున్న చిత్రం 'ప్రణయగోదారి'. పి.ఎల్.విఘ్నేష్ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని పారమళ్ళ లింగయ్య నిర్మిస్తున్నారు. డిఫెరెంట్ కంటెంట్‌తో ఫీల్ గుడ్ ఎంటర్ టైనర్‌గా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు మేకర్స్. ఈ చిత్రంలో సదన్ హీరోగా, యాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన కంటెంట్ అందరినీ ఆకట్టుకుంది. ప్రణయ గోదావరి గ్లింప్స్, పోస్టర్లు, పాటలు ఆడియెన్స్‌లో మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. తాజాగా మరో పాటను మేకర్లు విడుదల చేశారు. గు గు గ్గు.. అంటూ సాగే ఈ హుషారైన పాటను ప్రముఖ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్ రిలీజ్ చేశారు. ఈ పాటకు మార్కండేయ బాణీ, సాహిత్యం స్పెషల్ అట్రాక్షన్ కానున్నాయి. భార్గవి పిల్లై గాత్రం కుర్రకారుని కట్టి పడేసేలా ఉంది. పాటను రిలీజ్ చేసిన అనంతరం గణేష్ మాస్టర్ మాట్లాడుతూ.. 'ప్రణయ గోదారి సినిమాలోని గు గు గ్గు... అనే ప్రత్యేక గీతాన్ని విడుదల చేశాను. పాట చాలా బాగుంది. హుక్ స్టెప్స్ బాగున్నాయి. ఈ మూవీని అందరూ ఆదరించాలి.



## బోల్డ్ అరోరా

మలైకా అరోరా కచ్చితంగా నేటితరానికి పోటీనిస్తున్న మేటి ఫ్యాషనిస్టా అనడంలో ఎలాంటి సందేహం లేదు. మలైకా ఎంపికలు ప్రతిసారీ సోషల్ మీడియాలలో చర్చగా మారుతున్నాయి. తాజాగా మలైకా పసుపు రంగు డిజైనర్ బ్లౌజ్ పరికిణీలో మతులు చెడగొట్టింది. అందుకు సంబంధించిన ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. మలైకా అరోరా ఇటీవల ముంబైలో జరిగిన ఒక బ్యూటీ ఈవెంట్‌లో బోల్డ్ -వైబ్రెంట్ ఎల్లో కో-ఆర్డ్ సెట్ దుస్తులను ధరించి ఇతరులతో పోటీపడింది. ప్రత్యేకంగా తనకోసమే డిజైన్ చేసిన డ్రమాటిక్ ఫుల్ లెంగ్త్ స్కర్ట్‌లో మలైకా ఎంతో ప్రత్యేకంగా కనిపించింది. తెల తెల్లని ముత్యాలు, ఆకుపచ్చ రత్నాలతో అలంకరించిన అందమైన స్టేట్‌మెంట్ చోకర్ నెక్లెస్, మ్యాచింగ్ చెవిపోగులతో స్టైల్ ఐకాన్‌ని తలపించింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.